


# సకల
# శుభ యంత్రములు

(సర్వ శుభాలకు సర్వదేవతా యంత్రములు - యంత్రముల ఫలితములు)



**శ్రీ లక్ష్మి పబ్లికేషన్**

అరండల్ పేట, గుంటూరు - 2

# SAKALA SUBHA YANTRAMULU



**FIRST EDITION**
2003

**PAGE MAKERS**
VISWA DIGITALS
Annapurna devi Street,
Gandhinagar, Vijayawada - 3 Ph. 400023

**COVER DESIGN**
*N V. Ramana*


**PRINTED AT**
**శ్రీ కనకదుర్గ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
**విజయవాడ**

**PUBLISHED BY**
SRI LAKSHMI PUBLICATION
Arundalpet, Guntur-2

*Price: Rs.* **20/-**

ఈ పుస్తకమును సాధ్యమైనంత వరకు తప్పులు లేకుండా ముద్రించియున్నాము.
ఏవైనా తప్పులు ఉంటే మాకు తెలియపరిస్తే మలి ముద్రణలో సవరించుకొనగలము.

# మా మనవి......



మీ కోసం.....

మీ పిల్లల కోసం....

నరపీడన విరుగడ కొరకు....

ఆకస్మిక ధన లాభంనకు....


వ్యాపార పెరుగుదలకు....

సకుటుంబ క్షేమమునకు....

సౌభాగ్యము కొరకు....

తెలుసుకోండి.... దేవతలు, ఋషులు....


మనకిచ్చిన అపూర్వమైన వరాల గురించి తెలుసుకోండి......



పబ్లిషర్....

# విషయ సూచిక


## శ్రీ లఘుగాయత్రీ యంత్ర మహిమ



సమస్త శుభములనిచ్చి ఐహికములగు సమస్త కష్టములను దూర మొనర్చి జ్ఞాపకశక్తిని, సంపదను, బ్రహ్మజ్ఞానమును కలుగజేసెడి ఈ యంత్రాధిష్ఠాత్రియైన గాయత్రీదేవిని ఫల, పత్ర పుష్పాదులచే భక్తితో పూజించి ఈ యంత్రమునకు మూల మంత్రమైన "ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వ రేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అను మూల మంత్రమును ప్రతి నిత్యము యధాశక్తిగా జపించు చుండువారలకు సమస్త పాపములు నశించి ఇహమున సమస్త సుఖములు పరమందు మోక్షమును పొందెదరు.

## శ్రీ బృహద్గాయత్రీ యంత్ర మహిమ


ఈ బృహద్గాయత్రీ యంత్రాధి దేవతయగు శ్రీ గాయత్రీదేవిని, ఫల, పత్ర, పుష్పాదులతో పూజించి, ఈ యంత్రమునకు మూలమంత్రమైన "ఓం భూర్భువస్సువః ఓం తత్సవి తుర్బ్రహ్మణేనమః వరేణ్యం విష్ణవేనమః ధియోయోనః సదాశివాయ నమః ప్రచోదయాత్ సర్వాత్మనేనమః" అను మూలమంత్రమును ప్రతినిత్యము యధాశక్తిగా జపించుచుండు వారలకు సంతాప ప్రాప్తి, ఐశ్వర్యాభివృద్ధి యశస్సు ముక్తి లభించును.



# శ్రీ శ్రీ సూక్త యంత్రము

వేదోదితమగు శ్రీ సూక్తముయొక్క యంత్రం ఐశ్వర్యములు ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది. ఈ యంత్రమును రాగి రేకుపై చేయించి గాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతస్సాయం సంధ్యా సమయములందు భక్తి శ్రద్ధలతో పత్రం, పుష్పం, ఫలంతోయం అను శాస్త్రానుసారము యీ యంత్రాధిష్టాత్రియై యున్న శ్రీ మహాలక్ష్మీ దేవికి పత్రము, పుష్పము ఫలము, ఉదకము, కుంకుమ మున్నగువానిని సమర్పించి, నమస్కరించి, ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరును, ఐశ్వర్యము కలుగును.


మఱియు నీయంత్రమునకు యధావిధిగ పంచపూజలు చేసి శ్రీ సూక్తమును ప్రాతస్సాయం కాలములందు జప పారాయణ చేయుచున్న యెడల ఋణవిముక్తి, గౌరవము, ధనకనకవస్తు వాహనా ద్యఖిలైశ్వర్యములు కలుగును.



ఇంతియేగాక ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణ ప్రతిష్ఠ జీవ న్యాసం కళా న్యాసాదులు చేసి, ఆవరణసపర్యలు గావించి "హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణం రజత స్రజాంచంద్రాం హిరణ్మయీం లక్ష్మీంజాతవేదో మమావహ" అను మంత్రములతో 15 ఉపచార సపర్యలను చేసి శ్రీ సూక్తమును పారాయణ చేయుచున్న యెడల సమస్తైశ్వర్యములు సుఖభోగభాగ్యైరములు యశస్సు, ధన కనక వస్తు వాహనాది సమృద్ధి ఇవి అవి అననేల సమస్తైశ్వరములు కలుగును. మరియు యీ యంత్రము గల గృహమునందు లక్ష్మీదేవి నివాసము చేయుచు ఆ గృహములో నుండు వారలను సర్వదా సంరక్షించు చుండును.

## శ్రీ సౌభాగ్య లక్ష్మీ యంత్రము

ఈ సౌభాగ్యలక్ష్మీ మహాయంత్రము ఐశ్వర్యము నిచ్చుటలో చాలా అత్యుత్తమమైనది. ఈ సౌభాగ్యలక్ష్మీ మహా యంత్రము రాగిరేకుపై చెక్కించిగాని, ఈ




యంత్రకాగితమునే పటము కట్టించిగాని మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేసి మూలమంత్రమును యధావిధిగ జపము చేయువారలకు శ్రీ సౌభాగ్యలక్ష్మి దేవి యొక్క కటాక్షముచే సమస్త ఐశ్వర్యములు సులభముగా సంప్రాప్తమగును. ఈ యంత్ర కాగితమును పటముగా కట్టించి 'పత్రం, పుష్పం ఫలం, తోయం' అన్నట్లు పుష్పము, ఫలము, ఉదకము, మున్నగు వానిని సమర్పించి, నమస్కారము చేయుచున్న యెడల సమస్త కోరి౦లు నెరవేరును మరియు వ్యాపారము నందు అభివృద్ధియు, వ్యాపారాదుల యందు నానా ప్రకారముల అధికతర ఆదాయాదులను, గౌరవాది ప్రాప్తియు గలుగును.

మరియు ఈ సౌభాగ్యలక్ష్మీ మహాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును యధాశక్తిని జపము చేయువారలకు ఋణవిముక్తి, ఐశ్వర్యప్రాప్తి, ఆరోగ్యము, సౌఖ్యము, మనశ్శాంతి, సత్‌సంతానము మున్నగునవి సంప్రాప్తించును. ఈ సౌభాగ్యలక్ష్మీ మహాయంత్రమును పటముగా కట్టించి వ్యాపార స్థానములయందు, మిల్లులు మొదలగు వానియందు పెట్టి ప్రతినిత్యముగాని ప్రతి

శుక్రవారము గాని ప్రతి మంగళవారముగాని సాయంప్రదోషసమయమందు షోడశోపచారపూజలు చేయుచున్న యెడల ఆవ్యాపార స్థానమందు యెల్లప్పుడు ధనదాయము వచ్చుచుండును. మరియు ఆ వ్యాపారములు వృద్ధి ప్రదములై లాభదాయకముగా నుండును పూర్వమొకప్పుడు కుబేరుడు ఈ సౌభాగ్యలక్ష్మీ దేవిని ఉపాసించి యున్నందుననే ఐశ్వర్యవంతుడయ్యెను. ధనవృద్ధిని ఐశ్వర్యమును కలుగజేయుటలో శ్రీ సౌభాగ్యలక్ష్మీ యంత్రముతో సమానమైన యంత్రము వేఱొకటి లేదు

## పంచపూజలు

ఓంలంపృధ్వీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశత్వాత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై పుష్పం సమర్పయామినమః

ఓం యం వాయుత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యైధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై దీపందర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యైఅమృతో పహారనైవేద్యంపరికల్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ॥

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ సౌభాగ్యలక్ష్మీ మహామంత్రస్య । నారాయణ భగవాన్ ఋషిః । త్రిష్టుప్ఛందః । శ్రీ సౌభాగ్యలక్ష్మీ పరాదేవతా । శ్రీం బీజం । హ్రీం శక్తిః । క్లీం కీలకం । శ్రీ సౌభాగ్యలక్ష్మీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః ॥

## కరన్యాసము

శ్రాం హ్రాం అంగుష్ఠాంభ్యాం నమః
శ్రీం హ్రీం తర్జనీభ్యాం నమః
శ్రూం హ్రూం మధ్యమాభ్యాం నమః
శ్రైం హ్రైం అనామికాభ్యాం నమః
శ్రౌం హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
శ్రః హ్రః కరతల కరపృష్ఠ్యాభ్యాంనమః

## హృదయన్యాసము

శ్రాం హ్రాం హృదయాయనమః
శ్రీం హ్రీం శిరసే స్వాహా
శ్రూం హ్రూం శిఖాయైవషట్
శ్రైం హ్రైం కవచాయహుం
శ్రౌం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
శ్రః హ్రః అస్త్రాయఫట్
ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధ్యానము

యాసాపద్మా సనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షి
గంభీరావృత్తనాభిస్త నభరనమితా శుభ్రవస్త్రోత్తరీయా ।
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణి గణఖచితైః స్నాపితాహేమ కుంభైః
నిత్యంసాపద్మహస్తా మమవసతుగృహే సర్వమాంగళ్య యుక్తా ॥
లమిత్యాది పంచపూజలు చేసి, గురువందనము చేయవలయును.

## మూలమంత్రము

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్రసూత్యై సౌభాగ్య లక్ష్మ్యై ధనదాత్ర్యై నమః

## పురశ్చరణ విధానము


ఈ సౌభాగ్యలక్ష్మీ మూలమంత్రమును యధాశాస్త్రముగ ఆరులక్షలు జపము, తద్దా శాంశము హోమము, తద్దశాంశము తర్పణము, తద్దశాంశము మార్జన, తద్దశాంశము భూతతృప్తిని చేయుచు, పురశ్చరణ దినములో త్రికాలములయందు పై యంత్రమునకు మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచున్న యెడల మంత్రసిద్ధి యగును.

మంత్రసిద్ధ్య నంతరము ఋణగ్రస్తులైనవారు పదివేల పర్యాయములు పాయసముతో హోమము చేసిన యెడల శీఘ్రముగా ఐశ్వర్యవంతులగుదురు. గుగ్గిలముతో పదివేల పర్యాయములు హోమము చేసినయెడల సర్వవిధములగు కార్యములు సిద్ధించును. ఈ సౌభాగ్యలక్ష్మీ యంత్రమునకు సంపాతాజ్య హోమము లక్షపర్యాయములు చేసిన యెడల మిక్కిలి ఐశ్వర్యవంతుడగును. పరరాష్ట్రము గూడ వశము చేసుకొను వాడగును.

ఈ సౌభాగ్యలక్ష్మీ యంత్రమును ప్రతినిత్యము పూజ చేయువారు సమస్తైశ్వర్యములను పొందుచుందురు. ఐశ్వర్యమును ప్రసాదంచుటలో అత్యుత్తమమైనది. పురుషులకు చేయుటకు అవకాశము లేని యెడల స్త్రీలు శ్రద్ధాభక్తులతో ప్రతినిత్యము ఈ యంత్రమునకు పూజ చేయుచున్న యెడల సర్వవిధముల ఆ కుటుంబములో ఐశ్వర్యవృద్ధి, ధనభూగృహారామాది ప్రాప్తి, గౌరవవృద్ధి, మనశ్శాంతి మున్నగునవి సంప్రాప్తించును

# శ్రీ మహాలక్ష్మీ యంత్రము

"ధనమగ్నిర్ధనంవాయు ర్ధనం సూర్యోధనం వసుః ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే" అను శృతి ప్రకారము ప్రపంచమున కాధారభూతమైనదై శ్లో॥



రాజ్యవిద్యాచ సౌభాగ్యా 2 మృతకామ్య పరాది కాః । సత్యభోగ యోగ లక్ష్మ్యే 2 ష్టౌచప్రకీర్తితాః ॥ అన్నట్లు 1) సత్యలక్ష్మీ 2) భోగలక్ష్మీ 3) యోగలక్ష్మీ 4) రాజ్యలక్ష్మీ 5) విద్యాలక్ష్మీ 6) సౌభాగ్యలక్ష్మీ 7) అమృతలక్ష్మీ 8) కామ్యలక్ష్మీ అను అష్టవిధరూపములను బొందిన శ్రీ మహాలక్ష్మీ దేవి యొక్క యంత్రమును రాగిరేకుపై వేయించి గాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించి గాని ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ మహాలక్ష్మీ దేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్ర పుష్ప ఫల చందన కుంకుమాదులను యధాశక్తిని సమర్పించి, నమస్కారము జేయుచు ధ్యానము జేయుచున్న వృద్ధి, ఆరోగ్యము, మన సౌఖ్యము, వృత్త్యాదులయందు లాభము, చరస్థిరాస్థులకు వృద్ధి మున్నగువానిని గలుగ జేయును.

ఇంతియేగాక ప్రతినిత్యము ఉదయాస్తమయములందు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యధాశక్తిని జపము చేయుచున్న యెడల పలు విధములగు ఐశ్వర్యములను, సుఖభోగములను గలుగజేయుచు సమస్తములగు వృద్ధికోరికలను సిద్ధింప చేయును. మరియు యీ యంత్రమును యధాశాస్త్రముగా

ప్రాణప్రతిష్ఠాదులొనర్చి "ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మ్యైనమః" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయువారలకు శ్రీ మహాలక్ష్మీదేవి తన అష్టవిధ రూపములతో సత్యము, భోగము, యోగము, రాజ్యము, విద్య, సౌభాగ్యము, అమృతత్వము (దీర్ఘయుర్దాయము) కామ్యము, మున్నగు ఐశ్వర్యములను సిద్ధింప చేయుటయే గాక అణిమాద్యష్ట సిద్ధులను గూడ గలుగచేయును.

## శ్రీ మహాలక్ష్మీ పంచపూజలు

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జాగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం లం పృధ్వి తత్వాత్మికాయై గంధం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం హం ఆకాశ తత్వాత్మికాయై పుష్పం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం యం వాయు తత్వాత్మికాయై ధూపం సమర్పయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం రం వహ్నితత్వాత్మికాయై దీపం దర్శయామి నమః

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్ర సూత్ర్యై మహాలక్ష్మ్యై వం అమృతత్వాత్మికాయై నైవేద్యం సమర్పయామి నమః ।

శ్రీం హ్రీం క్లీం ఐం సౌః జగత్ప్రసూత్యై మహాలక్ష్మ్యై ఓం సం సర్వతత్వాత్మికాయై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

### శ్రీ మహాలక్ష్మీ మంత్ర విధానము

అస్య శ్రీ మహాలక్ష్మీ మహామంత్రస్య । దక్ష ప్రజాపతి ఋషిః గాయత్రీ ఛందః । శ్రీం బీజం । హ్రీం శక్తిః । నమః కీలకం । శ్రీ మహాలక్ష్మీ ప్రసాదేన మమ సకలైశ్వర్యప్రాప్తిద్వారా మనోవాంఛా ఫలసిద్ధ్యర్థే జపేవినియోగః

### కరన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం అంగుష్ఠాభ్యాం నమః ।
శ్రీం హ్రీం శ్రీం కమలాలలయే శ్రీం హ్రీం శ్రీం తర్జనీభ్యాం నమః
శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీంమధ్యమాభ్యాం నమః ।
శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం అనామికాభ్యాం నమః ।
శ్రీం హ్రీం శ్రీం మహలక్ష్మ్యై శ్రీం హ్రీం శ్రీం కనిష్ఠి కాభ్యాం నమః ।
శ్రీం హ్రీం శ్రీం నమః శ్రీం హ్రీం శ్రీం కరతల కరపృష్ఠాభ్యాం నమః ।

## హృదయన్యాసము

శ్రీం హ్రీం శ్రీం కమలే శ్రీం హ్రీం శ్రీం హృదయాయ నమః ।
శ్రీం హ్రీం శ్రీం కమలాలయే శ్రీం హ్రీం శ్రీం శిరసేస్వాహా
శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం శిఖాయైవషట్ ।
శ్రీం హ్రీం శ్రీం ప్రసీద శ్రీం హ్రీం శ్రీం కవచాయహుం ।
శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మ్యై శ్రీం హ్రీం శ్రీం నేత్రత్రయాయ వౌషట్ ।
శ్రీం హ్రీం శ్రీం నమః శ్రీం హ్రీం శ్రీం అస్త్రాయ ఫట్ ।

భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

## ధ్యానము

శ్లో॥ సింధూరాభాం చపద్మస్థాం పద్మపత్రంచ దర్పణం ।
అర్ఘ్యపాత్రం చదధతీం సద్హారమకుటాన్వితాం ।
నానాదాసీపరివృతాం కాంచీకుండలమండితాం ।
లావణ్యభూమికాంవందే సుందరాంగదబాహుకాం ॥

ఈ ప్రకారముగా ధ్యానము చేసిన పిమ్మట పంచపూజలు చేసి గురువందనము చేయవలయును.

## మూల మంత్రము

ఓం శ్రీం హ్రీం శ్రీం కమలేకమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం మహాలక్ష్మ్యై నమః

(౨౭ అక్షరముల మంత్రము)

## శ్రీ మహాలక్ష్మి గాయత్రీ మంత్రము

మహావేవ్యైచవిద్మ హే విష్ణుపత్న్యైచ ధీమహి తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥

ఈ మంత్రములను ప్రతినిత్యము ఉదయాస్త మయములయందు యథాశక్తిగ జపము, జేసిన యెడల సమస్త కోరికలు నెరవేరును. పలువిధములగు ఐశ్వర్యములు, సుఖభోగములు, ఋణహాని, ధనవృద్ధి, జయము, యశస్సు మున్నగునవి లభించును.

## మంత్ర ప్రయోజన క్రమము

మేరు తంత్రే:

శ్లో॥ ఏవం సంపూజయే ల్లక్ష్మీం యోమ ర్త్యస్సధనీభవేత్ ।
లక్షంజపేత్పులైర్బిల్వైర్జుహు యాన్మదురోక్షితైః॥
దశాంశంసంస్కృతేవహ్నౌ ప్రాక్కల్పోక్తేనైవవర్త్మనా ।
ఏవం సిద్ధమనుర్మంత్రీ సాధయేదిష్టమాత్మనః ॥

తా ఈ మహాలక్ష్మీ యంత్రమును యధావిధిగ పూజచేయుచు పై మూలమంత్రమును లక్షపర్యాయములు జపము చేసి, తద్దశాంశము మారేడు ఫలముతో గాని, మధుర పదార్థములతో గాని హోమము చేసిన యెడల మంత్రసిద్ధియగును ఈ ప్రకారము మంత్రసిద్ధిని బొందిన తరువాత కామ్యకర్మలను సాధించుకొనవలయును. ఎట్లన:


శ్లో॥ చందనాక్తైస్సరసి జైర్లక్షం ప్రజుహుయాత్సుధీః ।
లభతేవైరిణాం రాజ్యం తథైవసమరంవినా ।
రాజ్యలక్ష్మీ మనుంచైవప్రాప్యరాజసభాంవ్రజేత్
తథాస్వంప్రాప్యతే నిత్యం నాత్రకార్యావిచారణా ॥

తా : చందనముతో గూడిన తామరపువ్వులతో హోమము చేసిన యెడల యుద్ధము జేయకుండగనే శత్రువుల రాజ్యమును పొందుదురు. ఈ శ్రీ మహాలక్ష్మీ మహాయంత్రమును జపము చేసుకొని రాజసభలు వ్యాపారస్థానములు మున్నగువానికి వెళ్ళిన యెడల నచ్చట ప్రతినిత్యము ధనాదాయము తప్పక గలుగుచుండును.


ఈ యంత్రము ముఖ్యముగా వ్యాపారస్థానముల యందును ధనాగారములయందును, యంత్రాగారముల యందును పెట్టి పూజ చేయువారలకు అనన్యమైన ధనలాభము, ఐశ్వర్యము సుఖభోగములు మున్నగునవి సంప్రాప్తించును.

## శ్రీ దుర్గా యంత్రము

ఈ యంత్రమునకు అద్దము కట్టించి ప్రతి రోజూ స్నానానంతరము ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ దుర్గాదేవిని "పత్రం, పుష్పం, ఫలం, తోయం" అనెడు రీతిని పత్ర, పుష్ప, ఫల, అక్షతాదులచే భక్తి శ్రద్ధలతో పూజించి అనంతరం "ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే" అనెడి శ్రీ దుర్గాదేవి మూలమంత్రమును యథాశక్తిగా జపించుచుండు వారికి సమస్తములగు గ్రహబాధలు, దుష్ట గ్రహ బాధలు, కష్టములు, పాపములు తొలగిపోయి సమస్త శుభములు సంపదలు సుఖములు లభించును.



# శ్రీ దుర్గా యంత్రము



దేవి రహస్యతంత్రే శ్లో॥ తత్రైవచవధిష్యామి దుర్గమాఖ్యం మహాసురం । దుర్గాదేవీతివిఖ్యాతం తన్మే నామ భవిష్యతి ॥ హింగులాద్రిఖండె ఉత్తర సంహితాయాం శ్లో ॥ అశ్వి నేతు సితాష్టమ్యాం సంగ వేతుహతే ఉసురః తయాదేవ్యా మహా విష్ణోత్రైలోక్య సుఖ హేతవే రురుదైత్యస్య పుత్రో యోదుర్గ సంజ్ఞోతి దారుణః తన్నాశకరణే నైనదుర్గానామాభవిత్కిల॥

శ్రీ దుర్గాదేవి యొక్క మంత్ర జపమును యంత్ర పూజను చేయుచున్న యెడల సులభముగ దుఃఖ నివారణయు, కష్టనివృత్తిని బొందుచు సుఖమును ఆరోగ్యమును, ఐశ్వర్యమును, బడయవచ్చును, ఈ దుర్గా యంత్రమును రాగి రేకు పై వేయించి కాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించికాని ఈ యంత్రాధిష్ఠాత్రిమై యున్న దుర్గాదేవిని ప్రతినిత్యము ప్రాతఃస్సాయం సమయముల యందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారముగ పత్రము, పుష్పము, ఫలము ఉదకము, కుంకుమ

మున్నగువానిని యథాశక్తి సమర్పించి నమస్కరించుచున్న యెడల సమస్త బాధలు తొలగి సుఖము గలుగును.

మరియు నీ యంత్రమునకు, యథాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసములు మున్నగువానిని చేసి "ఓం హ్రీందుం జ్వల జ్వల శూలినీ దుష్ట గ్రహాన్ హుంఫట్ స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు గావించుచు మూలమంత్రమును యథాశక్తిగా జపము చేయుచున్న యెడల అపమృత్యుభయములు, కష్టనష్టములు, అనారోగ్యాదిబాధలు, దీర్ఘరోగములు, భూత ప్రేత పిశాచబ్రహ్మ రాక్షసాది భయములు మున్నగునవి తొలగి, ఐశ్వర్యము, సౌఖ్యము దీర్ఘాయుర్దాయములు, శతృవిజయము మున్నగునవి గలుగును

ఇంతియే గాక ఈ యంత్రమునకు యథావిధిగా పంచపూజలు ప్రతినిత్యము చేయుచు మూలమంత్రము జపము చేయుచున్న ప్రబల దుఃఖములు కష్టనష్టములు బలద్విరోధములు, మున్నగునవి తొలగి సౌఖ్యారోగ్య విజయములు కలుగును.

## శ్రీ దుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృథినీ తత్వాత్మికాయె గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ దుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై ధూపంమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తేజస్తన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ దుర్గా పరమేశ్వరై అమృతోపహారని వేదనం సమర్పయామి నమః

ఓం సంసర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ దుర్గాపరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ దుర్గామంత్ర జప విధానము

ఆచమ్య ప్రాణనాయమ్య, దేశ కాలౌ సంకీర్త్య శ్రీ మాన్ అముక గోత్రః అముక నామధేయోహం మమ ఆత్మనః సకుటుంబస్య శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తిపూర్వక శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ దుర్గాపరమేశ్వర ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి పూర్వక

దీర్ఘాయుర్విపుల ధనకళత్ర పుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధి స్థిర లక్ష్మీ కీర్తిలాభ శత్రు పరాజయాది సదాభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీ దుర్గాపరమేశ్వరీ మహామంత్ర జపం కరిష్యే॥

## ఋష్యాది న్యాసము

అస్య శ్రీ దుర్గాపరమేశ్వరీ మహామంత్రస్య
బ్రహ్మ ఋషయేనమశ్శిరసి,
గాయత్రీ ఛందసేనమో ముఖే
శ్రీ దుర్గాపరమేశ్వరిదేవతాయై నమోహృది,
దుం బీజాయ నమోనాభౌ
స్వాహాశక్తయేనమోగుహ్యే
ఫట్ కీలకాయ నమః పాదయోః
శ్రీ దుర్గాపరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ॥

## కరన్యాసము

ఓం దుం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం దుం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం దుం హ్రూం మధ్యమాభ్యాం నమః
ఓం దుం హ్రైం అనామికాభ్యాం నమః
ఓం దుం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః
ఓం దుం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

## హృదయన్యాసము

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే దేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ హృదయాయనమః

ఓం శ్రీం శ్రీ శూలినీ దుర్గేవరదే దేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిరసే స్వాహా ॥

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే వింధ్య వాసిని దేవసిద్ధసుర ముని పూజితే నందినిమా రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ శిఖాయై వషట్

ఓం శ్రీం శ్రీ శూలినీ యుద్ధప్రియే దేవసిద్ధసురముని పూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుం ఫట్ కవచాయ హుం ॥

ఓం శ్రీం శ్రీ శూలినీదుర్గే మహిషాను మర్దిని దేవసిద్ధసురముని పూజితే నందని మాం రక్ష రక్ష మహయోగీశ్వరి హుం ఫట్ నేత్రత్రయాయ వౌషట్ ॥

ఓం శ్రీం శ్రీ శూలినీ దుర్గే సర్వసిద్ధి ప్రదాయిని దుష్ట భూతాని శత్రూశ్చత్రాసయ దేవ సిద్ధసురమునిపూజితే నందిని మాం రక్ష రక్ష మహాయోగీశ్వరి హుంఫట్ అస్త్రాయఫట్॥

## దిగ్బంధనము

భూర్భువస్సువరో మితి దిగ్బంధః

## ధ్యానము

శ్లో॥ భిభ్రాణాశూలబాణాన పి ముసలగదా । చాపపాశాన్క రాబ్జైః
మేఘశ్యామా కిరిటోల్లసితశశికళా । భీషణాభూషణాఢ్యా ।
సింహస్కంధాధిరూఢాచతి సృభిరసి । ఖేటాన్వితాభిఃపరేతా
కన్యాభిర్భిన్నదైత్యాభవతు భవభయ । ధ్వంసినీశూలిలీనః।
ఏవం ధ్యాత్వా లమిత్యాది మానసైరుపచారైస్సుంపూజయేత్ ।

## మూల మంత్రము

ఓం హ్రీం దుం జ్వల జ్వల శూలినీ దుష్టగ్రహాన్ హుం ఫట్ స్వాహా ॥

## మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ మనుమేవం జపేన్మంత్రీ వర్ణలక్షం విచక్షణః
సర్పిషాన్నే నవాహోమః తద్దాశాంశమి తోజపేత్॥
ఇత్థం జపాదిభిస్సిద్ధం కుర్యాత్కర్మనిజేస్సితం ॥

తా॥ శ్రీ దుర్గాదేవి యొక్క యంత్రమును ప్రతినిత్యము త్రికాలములయందును యధాశాస్త్రముగ పూజించుచు అక్షర లక్షలు మూలమంత్రమును జపము చేసి, పిమ్మట ఆజ్యము, అన్నములతో జపదశాంశము హోమము చేయవలయును తరువాత హోమదశాంశము గోక్షీరములతో తర్పణమును, మార్జన భూతతృప్తులను చేయవలయును ఇట్లొనర్చిన దుర్గాదేవి యొక్క మంత్రసిద్ధియగును అనంతరమున కామ్యకర్మలను సాధింప వలయును.

## మంత్ర ప్రయోజన క్రమము

శ్లో॥ అష్టోత్తరశతం నిత్యం సర్పిషాజు హయాన్నరః ।
వాంఛితం వత్సరాదర్వాక్ప్రాప్నోతి మహతీంశ్రియం ॥

తా ప్రతి నిత్యము విడువకుండా ఒక సంవత్సరము దుర్గాదేవిని పూజించుచు, మూలమంత్రముతో 108 పర్యాయములు అన్నము, అజ్యము కలిపి హోమము చేయుచున్న యెడల ఆ సంవత్సరము లోగానే గొప్ప ఐశ్వర్యము గలుగును


శ్లో॥ ధ్యాత్వాదేవీంజపేన్మంత్రంస్పృష్ట్వాతంముంచతి గ్రహః
సర్పాఖువృశ్చికాదీ నాం విషమాశువినాశయేత్ ॥

తా · దుర్గాదేవిని ధ్యానము చేసి భూత ప్రేత పిశాచ బ్రహ్మ రాక్షసాది గ్రహములు ఆవేశించియున్నవారిని స్పృశించి మూలమంత్రమును జపము చేసిన యెడల వారికి గల ఆ భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాది గ్రహములు తొలగిపోవును సర్పదష్టమైన వారిని స్పృశించుచు మూలమంత్రమును జపము చేసిన యెడల నా సర్ప విషము తొలగిపోవును ఈ ప్రకారముగనే ఎలుకలు, వృశ్చికములు మున్నగువానివిషములు గూడ తొలగిపోవును. ఈ దుర్గామంత్ర ప్రభావముచే సమస్త కార్యములను సులభముగ సాధించవచ్చును.

## శ్రీ మహాదుర్గామహా యంత్రము

దేవీరహస్య తంత్రే :

శ్లో॥ తత్రైవచవధిష్యా మిదుర్గమాఖ్యంమహాసురం
దుర్గాదేవీతి విఖ్యాతం తన్మేనామ భవిష్యతి ॥



మహాప్రకృతియైన జగన్మాత దుర్గముడను మహా రాక్షసుని సంహరించినందున దుర్గాదేవి యను పేరుబడసెను ఈ శ్రీ దుర్గాదేవి యొక్క మహాయంత్రము శ్రేష్ఠమై విలసిల్లుచున్నది

ఈ దుర్గాయంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటము కట్టించి గాని, ఈ యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ మహాదుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతః కాలమందును సాయంకాలమందును "పత్రం పుష్పం, ఫలం, తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యధాశక్తిగా సమర్పించి నమస్కరించుచున్న యెడల వివిధములగు ఉపద్రవములు, అనారోగ్యాది, బాధలు, ఋణరోగకలహ శత్రుత్వాదుల వలన సంప్రాప్తమైన సకల విధముల బాధలు, కలహములు మున్నగునవి తొలగిపోవును.

ఇంతియేగాక ఈ యంత్రమునకు యధావిధిగ ప్రతినిత్యము పంచపూజలు జేయుచు, మూలమంత్రమును జపముచేయుచున్న యెడల ప్రబలమైన దుఃఖములు, బలవద్వైషమ్యములు, శతృభీతి, కష్టనష్టములు మున్నగునవి తొలగి సౌఖ్యారోగ్య విజయములు సమకూరును.

మరియు ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస - కళాన్యాసాదులు మున్నగువానిని కల్పములో చెప్పబడిన ప్రకారము చక్కగాజేసి, ఓం ఆ హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం సౌః దుం ఓం నమో మహాదుర్గే సర్వదామాం రక్ష రక్ష స్వాహా" అను మంత్రముతో షోడశోపచార పూజలుగావించుచు, మూలమంత్రమును యధాశక్త్యనుసారము జపము చేయుచున్నయెడల దీర్ఘరోగములు అపమృత్యు భయములు, గ్రహబాధలు, శత్రుబాధలు మున్నగునవి తొలగి సౌఖ్యము మున్నగునవి గలుగును.

## శ్రీ మహాదుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృధ్వి తత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గా దేవ్యై ధూప మాఘ్రాపయామినమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై మహాదుర్గా దేవ్యే అమృతోపహారనైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతాన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాదుర్గాదేవ్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ మహాదుర్గా మహామంత్ర జపవిధానము

అచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య, శ్రీమాన్ అముక గోత్రః అముక నామధేయోఽహం, మమాఽఽ ఆత్మనః సకుటుంబస్య శ్రీ జగన్మాతా మహాదుర్గా పరమేశ్వరీ పరాదేవీ దేవతా ప్రసన్నతా ప్రాప్తి పూర్వక పరమేశ్వరీ ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి, పూర్వక దీర్ఘాయుర్విపుల ధన కళత్ర పుత్ర పౌత్రా ద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మి కీర్తి లాభ శతృపరాజయాది సదభీష్ట ఫల సిద్ధ్యర్థం శ్రీ మహాప్రకృతమయీ శ్రీ మహాదుర్గా మహామంత్ర జపం కరిష్యే ॥

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాప్రకృతిమయీ శ్రీ మహాదుర్గామహామంత్రస్య

ఓం బ్రహ్మణే ఋషయే నమశ్శిరశి ।

ఓం గాయత్రీ ఛందసే నమో ముఖే ।

శ్రీ మహాప్రకృతిమయీ శ్రీమహాదుర్గా దేవతాయై నమోహృది

ఓం దుం బీజాయ నమో నాభౌ ।

ఓం స్వాహా శక్తయేనమః గుహ్యే ।

ఓం రక్ష రక్ష కీల కాయనమః పాదయోః ।

శ్రీ మహాప్రకృతిమయీ శ్రీ దుర్గాపరమేశ్వరీ దేవతా ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే.

## కరన్యాసము

ఓం దుం హ్రాం శ్రాం అంగుష్ఠాభ్యాం నమః

ఓం దుం హ్రీం శ్రీం తర్జనీభ్యాం నమః

ఓం దుం హ్రూం శ్రూం మధ్యమాభ్యాం నమః

ఓం దుం హ్రైం శ్రైం అనామి కాభ్యాం నమః

ఓం దుం హ్రౌం శ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః

ఓం దుం హ్రః శ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

## హృదయన్యాసము

ఓం దుం హ్రాం శ్రాం మహాదుర్గే మాం రక్ష రక్ష హృదయాయనమః
ఓం దుం హ్రీం శ్రీం మహాదుర్గే మాం రక్షరక్ష శిరసేస్వాహా
ఓం దుం హ్రూం శ్రూం మహాదుర్గే మాం రక్ష రక్ష శిఖాయై వషట్
ఓం దుం హ్రైం శ్రైం మహాదుర్గే మాం రక్ష రక్ష కవచాయహుం
ఓం దుం హ్రౌం శ్రౌం మహాదుర్గే మాం రక్ష రక్ష నేత్రత్రయాయవౌషట్
ఓం దుం హ్రః శ్రః మహాదుర్గే మాం రక్షరక్ష అస్త్రాయఫట్

## దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధ్యానము

శ్లో॥ సింహస్థా శశిశేఖరా మరకత ప్రఖ్యైశ్చతుర్భిర్భుజైః
శంఖంచక్రధను శ్శరాంశ్చదధతీ నేత్రై స్త్రిభిశ్శోభితా
ఆముక్తాంగదహారకంకణరణత్కాంచీ క్వణన్నూపురా
దుర్గా దుర్గమహారిణీ భవతునోరత్నోల్ల సత్కుండలా
ఏవంధ్యాత్వా, లమిత్యాది మానసైరుపచారై స్సంపూజయేత్ ।

## మూలమంత్రము

ఓం ఆం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం సౌః దుం ఓం నమో మహాదుర్గే సర్వతో మాం రక్ష రక్ష స్వాహా

## మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ వసులక్షం జపేన్మంత్రం తిలైర్మధురలోడితైః ।
జుహుయా ద్దాపాయసేన సహస్రం విజితేంద్రియః ॥

తా : శ్రీ మహాదుర్గాదేవి యంత్రమును ప్రతినిత్యము త్రికాలములయందును ఆవరణార్చనాదులతో యథాశాస్త్రముగ పూజించుచు ఎనిమిది లక్షల పర్యాయములు మూలమంత్రమును జపముచేసి పిమ్మట నువ్వులతో మధురత్రయమును కలిపి జపదశాంశము హోమము చేయవలయును. అనంతరమున విజితేంద్రియుడై వెయ్యి పర్యాయములుక్షీరాన్నముతో హోమము చేయువలయును. పిమ్మట హోమ దశాంశమును గోక్షీరముతో తర్పణమును, పురశ్చరణ విధానము ననుసరించి తరువాత మార్జన భూతతృప్తులను చేయవలయును. ఇట్లొనర్చిన యెడల శ్రీ జగన్మాతయైన మహాదుర్గాదేవి యొక్క మంత్రము సిద్ధించును.


## మంత్ర ప్రయోజన క్రమము

శ్లో॥ ఇత్థం జపాదిభిర్మంత్రీ మంత్రసిద్ధేర్విధానవిత్ ।
కుర్యాత్ప్రయోగా నేతేన మనునా స్వమనీషితాన్ ॥
ప్రతిష్ఠాప్య విధానేన కలశాన్నవశోభనాన్ ।
రత్న హేమాది సంయుక్తాన్ పదేషున వసు స్థితాన్ ॥
మధ్యే సంపూజయేద్దేవీం ఇతరేషుజయాదికాః।
సంపూజ్య గంధపుష్పాద్యై రభిషించేన్న రాధిపం ॥
రాజానోఘ్నన్తివై శత్రూన్ సాధకో విజయం శ్రియం ।
ప్రాప్నోతి రోగి దీర్ఘాయుః సర్వవ్యాధి వివర్జితః ॥
వంధ్యా ఉ భిషిక్తా విధినాలభతే తనయం వరం ।
మంత్రేణానేన సంజప్త మాజ్యం క్షుద్ర గ్రహాపహం ॥
గర్భిణీనాం విశేషేణ జప్తంభ స్మాదికంతథా ॥ ఇత్యాది

తా : పై ప్రకారముగా జపాదులతో మంత్రసిద్ధిని బొందిన పిమ్మట ప్రయోగములను సాధించవలయును. శాస్త్రములో చెప్పబడిన విధానము ననుసరించి తొమ్మిది కలశములను తొమ్మిది పదములయందు స్థాపించవలయును. అందు మధ్యమకలశమందు శ్రీ మహాదుర్గాదేవిని మిగిలిన యెనిమిది కలశముల యందును క్రమముగా 1. జయా 2. విజయా 3. కీర్తి 4. ప్రీతి 5. సుప్రభా 6. శ్రద్ధా 7. మేధా 8. శృతి అను ఎనిమిది దేవతలను యదావిధిగా సమంత్రకముగా ఆవాహనము చేసి, ప్రాణ ప్రతిష్ఠా - కళాన్యాసాదులను సల్పి, గంధ పుష్పాక్షతాదులతో యధాశాస్త్రీయముగా పూజచేసి అందలి యుదకముచే రాజునకు అభిషేకము చేసిన యెడల నారాజు శతృవులను నశింపజేయువాడగును. సాధకుడు స్వయముగా అభిషేచనము చేసికొన్న యెడల విజయమును ఐశ్వర్యమును బడయు వాడగును. రోగగ్రస్తునకు అభిషేచనము చేసిన యెడల నారోగములన్నియు నశించి దీర్ఘాయుర్దాయము బొందు వాడగును.

## శ్రీ కనకదుర్గా దేవీయంత్రము

ఈ కనకదుర్గాదేవి యంత్రము ఐశ్వర్యమును ప్రసాదించుటలో నగ్రగణ్యమైనది. ఈ కనకదుర్గా యంత్రమంత్రముల నుపాసించువారు గొప్ప ఐశ్వర్యమును బడయుదురు. ఎట్టి దురదృష్టవంతుడినైనను ఈ కనకదుర్గా యంత్రమంత్రములు ఐశ్వర్యవంతునిగ జేయుననుట ఎంత మాత్రము అతిశయోక్తి గాదు.



ఈ కనకదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ కనకదుర్గాదేవికి 'పత్రం పుష్పం ఫలం తోయం' అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని భక్తి శ్రద్ధలతో సమర్పించుచు ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరును. వ్యాపారాది వృత్తులయందు అభివృద్ధియు వివిధ రూపంబుల ధనాదాయమును, గౌరవాధిక్యతయు సంతోషమును గలుగును.

మఱియు కనకదుర్గాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును 108 పర్యాయములు జపము చేసిన యెడల ఋణగ్రస్తులకు ఋణవిముక్తి, వృత్త్యాదులలో అధిక ధనలాభము, ఐశ్వర్యప్రాప్తి, శత్రువిజయము, సౌఖ్యారోగ్యములు గలుగును.

ఇంతియేగాక ఈ కనకదుర్గా యంత్రమునకు అధర్వణ రహస్యాగమములో చెప్పబడిన ప్రకారము ప్రాణ ప్రతిష్ఠ, ప్రాణన్యాస, జీవన్యాస, కళాన్యాసాదులు, ఆవరణ సపర్య మున్నగు సపర్యలను యధాశాస్త్రీయముగ జేసి షోడశోపచార సపర్యనుగావించి "అం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలైశ్వర్యం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా" అను మూలమంత్రమునుపాసించిన యెడల ధనవృద్ధియు ధాన్య కనక వస్తు గృహ భూవాహనాది. ప్రాప్తియు గలుగును. మరియు దారిద్ర్య నిర్మూలనము, ఋణవిమోచనముగల్గించుచు దురదృష్టవంతునినైనను ఐశ్వర్యవంతునిగ జేయును

## శ్రీ కనక దుర్గాదేవి పంచపూజలు

ఓం లం పృధివీతత్వాత్మికాయై గంధతాన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశత్వత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ కనక దుర్గాపరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కనక దుర్గాపరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజస తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనైవేద్యం సమర్పయమామి నమః

ఓం వం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ కనకదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ కనకదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక శర్మ పర్మాదిరహం మమాఽత్మనః సకుటుంబస్య శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ కనకదుర్గాపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ కనకదుర్గాపరమేశ్వరీ ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి పూర్వక దీర్ఘాయుర్విపుల ధనపుత్ర పౌత్రాద్యనవచ్ఛిన్న సంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తిలాభశత్రు పరాజయాది సదాభీష్టఫల సిద్ధ్యర్థం శ్రీ కనకదుర్గా మహామంత్ర ముపాసిషే।

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।

బ్రహ్మణే ఋషయేన మశ్శిరసి ।
పంక్తిశ్ఛందసే నమోముఖే ।
ఓం దుం శ్రీం బీజాభ్యాం నమోనాభౌ ।
ఓం హ్రీం శక్తయే నమో గుహ్యే।
ఓం క్లీం కీలకాయనమః పాదయ్యో ।
శ్రీ కనకదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ॥

## కరన్యాసము

ఓం దుం శ్రాం హ్రాం క్లాం అంగుష్ఠాభ్యాంనమః ।
ఓం దుం శ్రీం హ్రీం క్లీం తర్జనీభ్యాం నమః ।
ఓం దుం శ్రూం హ్రూం క్లూం మధ్యమాభ్యాంనమః ।
ఓం దుం శ్రైం హ్రైం క్లైం అనామికాభ్యాం నమః ।
ఓం దుం శ్రౌం హ్రౌం క్లౌం కనిష్టికాభ్యాం నమః ।
ఓం దుం శ్రః హ్రః క్లః కరతల కరపృష్ఠ్యాభ్యాంనమః ।

## హృదయన్యాసము

ఓం దుం శ్రాం హ్రాం క్లాం హృదయాయనమః ।
ఓం దుం శ్రీం హ్రీం క్లీం శిరసేస్వాహా ।
ఓం దుం శ్రూం హ్రూం క్లూం శిఖాయై వషట్ ।
ఓం దుం శ్రైం హ్రైం క్లైం కవచాయహుం ।
ఓం దుం శ్రౌం హ్రౌం క్లౌం నేత్రత్రయాయ వౌషట్ ।
ఓం దుం శ్రః హ్రః క్లః అస్త్రాయఫట్ ॥

## దిగ్బంధనము

ఓం దుం శ్రీం హ్రీం క్లీం ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధ్యానము

శ్లో॥ కళ్యాణీం కమలాసనస్థ శుభదాం గౌరీంఘనశ్యామలాం
మాలాదామ విభూషితామ భయదామార్ద్రే కరక్షైశ్శుభై ।
శ్రీం హ్రీం క్లీం వరమంత్ర రాజసహితా మానంద పూర్ణాత్మికాం
తాం దుర్గాం కనకాత్మికాం శివయుతాం చిన్మాత్ర మూర్తింభజే
"ఏవం ధ్యాత్వా, లమిత్యాది మానసోపచారై స్సంపూజయేత్

## మూల మంత్రము

ఆం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలైశ్వర్యం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా ।

## తంత్రాన్తరే మాలామనుః

అం హ్రీం క్రోం శ్రీం హ్రీం క్లీం దుం శ్రీం కనకదుర్గే సకలలోక కళ్యాణ కారకే ధన కనక వస్తువాహనాద్యఖిలైశ్వర్యం దాపయ దాపయ దుం శ్రీం దుం హ్రీం దుం క్లీం దుం కనకవజ్రవైడూర్య ముక్తాలంకృత శరీరిణి అసాధ్య కార్య సాధిని మమ సకల మనోరథాన్ పూరయ పూరయ వాంఛా సిద్ధిం కురుకురు స్వాహా ॥

## మంత్ర సిద్ధి క్రమము

శ్లో॥ ఏవం సంపూజయేద్దుర్గాం యోమకర్త్య స్వధనీభవేత్ ।
లక్షం జపేద్బిల్వఫలై ర్జుహుయాన్మధురోక్షితైః॥
దశాంశం సంస్కృతేవహ్నౌ ప్రాక్ప్రోక్తేనైవర్త్మనా ।
ఏవం సిద్ధమనుర్మంత్రీ సాధయే దిష్టమాతన్మనః ॥

తా : శ్రీ కనకదుర్గా దేవీయంత్రమును యథాశాస్త్రీయముగ పూజించిన మానవుడు ధనవంతుడగును మరియు పై కనక దుర్గాదేవి మంత్రమును లక్షపర్యాయములు జపము చేసి, తద్దశాంశము మారేడు ఫలములతోగాని, మధుర పదార్థములతోగాని హోమమును, తద్దశాంశము తర్పణమును, తద్దశాంశము మార్జనమును, తద్దశాంశము విప్రభోజనమును యథావిధిగా జేసిన యెడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధిని బొందిన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును

## మంత్ర ప్రయోజన క్రమము

శ్లో॥ చంద నాక్తై స్సరసి జైర్లక్షం ప్రజుహుయాత్సుధీః।
లభతేవైరిణాం రాజ్యంత ధైమసమరంవినా ॥

తా · శ్రీ కనకదుర్గా యంత్రమును ప్రతినిత్యము పూజచేయుచు, లక్ష పర్యాయములు చందనముతో గూడిన తామర పువ్వులతో హోమము చేసిన యెడల యుద్ధము జేయునవసరము లేకుండగానే శతృధనమును, శత్రురాజ్యమును బొందుదురు.

మంత్రసిద్ధ్యన్యంతరము ఋణగ్రస్తులైనవారు పదివేల పర్యాయములు పాయసముతో హోమము చేసిన ఋణవిముక్తులగుదురు.

మంత్రసిద్ధ్యనంతరము పదివేల పర్యాయములు తామర పువ్వులతో హోమము చేసిన శీఘ్రముగా ఐశ్వర్య ప్రాప్తి కలుగును

గుగ్గిలముతో పదివేల పర్యాయములు హోమము చేసిన యెడల సర్వకార్యములు సిద్ధించును.

శ్రీ కనకదుర్గా యంత్రమునకు సంపాతాజ్య హోమము లక్ష పర్యాయములు చేసి ఆ యంత్రమును ధరించిన మిక్కిలి ఐశ్వర్య వంతులగుదురు.

ఈ కనకదుర్గా యంత్రమును ప్రతినిత్యమూ శ్రద్ధా భక్తులతో పూజించువారు సమస్త్వైశ్వర్యములను బొందుదురు. పురుషులు చేయుటకు అవకాశములేకున్న స్త్రీలు ప్రతినిత్యము శ్రద్ధా భక్తులతో ఈ కనకదుర్గా యంత్రమును పూజించు నెడల సర్వ విధముల నాకుటుంబమునకు ధనవృద్ధి గృహారామాది ప్రాప్తి సౌఖ్యము, మనశ్శాంతి మున్నగునవి సంప్రాప్తించును.

## శ్రీ విజయదుర్గా యంత్రము



ఈ శ్రీ విజయదుర్గాదేవి యొక్క యంత్రము ఎల్లప్పుడు విజయమును సమకూర్చుటలో అత్యుత్తమమైనది ఈ విజయదుర్గా యంత్ర మంత్రముల నుపాసించువారు ఎట్టి కఠిన తరమగు శతృత్వము నుండి ఐనను తప్పించుకొనగలుగుచు సర్వదా విజయమును బొందుదురు.

ఈ విజయదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించి గాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతఃకాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగు వానిని భక్తిశ్రద్ధలతో సమర్పించి నమస్కారము చేసి ధ్యానము చేసిన యెడల శతృవులు భయకంపితులగుట, శతృవిజయము, వ్యవహార విజయము మున్నగునవి గలుగును

ఈ విజయదుర్గా యంత్రమునకు ప్రతినిత్యము పంచపూజలు చేయుచు, విజయదుర్గా మంత్రమును జపము చేయుచున్న యెడల వివాదములలో జయము, రాజకీయ వ్యవహారముల యందును, సాంఘిక కార్యముల యందును జయము, ఉత్సాహము, యశస్సు కలుగును

ఇంతియేగాక ఈ విజయదుర్గా యంత్రమునకు అధర్వణ రహస్యాగమములో చెప్పబడిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ-జీవన్యాస-ప్రాణన్యాసాదులు, కళాన్యాసము, ఆవరణసపర్యమున్నగు వానిని యధాశాస్త్రీయముగ జేసి 'అం హ్రీం క్రోం హ్రీం శ్రీం సౌః దుం విజయదుర్గే సర్వత్ర యశోవిజయం దేహి దేహి స్వాహా" అను మూలమంత్ర మును ఉపాసించిన యెడల శత్రుకార్యములు విధ్వంసమై తన కార్యములు సిద్ధించును మరియు వివాదములయందును, రాజసభలయందును, సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములయందును వ్యాపార సంబంధములగు వివాదములయందును, యుద్ధమునందును ఎల్లప్పుడు జయము కలుగును యశస్సు పరాక్రమము, ధైర్యం, మున్నగునవి సంప్రాప్తించును.

## శ్రీ విజయదుర్గా పంచపూజలు

ఓం లం పృధివీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామినమః

ఓం హం ఆకాశత్వత్మికాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శ తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్ని తత్వాత్మికాయై తైజస తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై దీపందర్శయామి నమః

ఓం వం అమృత తత్వాత్మికాయై తైజస అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై అమృతోపహారనైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ విజయదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ విజయదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముక గోత్రః అముక శర్మ పర్మాదిరహం మమాఽఽత్మనః సకుంటుబస్య శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వకం శ్రీ విజయదుర్గాపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం శ్రీ విజయదుర్గాపరమేశ్వరీ ప్రసాదేన మమలోకే సభాయాం రాజద్వారే వ్యవహారే వివాదేచసర్వత్ర సర్వదా యశో విజయ ప్రాప్త్యర్థం శ్రీ విజయదుర్గా మహామంత్ర ముపాసిషే ।

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య ।
పరబ్రహ్మణే ఋషయేన మశ్శిరసి ।
జగతీ ఛందసే నమోముఖే ।
శ్రీ విజయదుర్గాపరమేశ్వరీ దేవతాయై నమోహృదయే ।
ఓం దుం బీజాయ నమోనాభౌ ।
ఓం హ్రీం శక్తయే నమోగుహ్యే।
ఓం సౌః కీలకాయనమః పాదయోః ।
శ్రీ విజయదుర్గా పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే॥

## కరన్యాసము

ఓం దుం హ్రాం శ్రాం సాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం దుం హ్రీం శ్రీం సీం తర్జనీభ్యాం నమః
ఓం దుం హ్రూం శ్రూం సూం మధ్యమాభ్యాం నమః
ఓం దుం హ్రైం శ్రైం సైం అనామికాభ్యాం నమః
ఓం దుం హ్రౌం శ్రౌం సౌం కనిష్ఠి కాభ్యాం నమః
ఓం దుం హ్రః శ్రః సః కరతల కరపృష్ఠాభ్యాం నమః

## హృదయన్యాసము

ఓం దుం హ్రాం శ్రాం సాం హృదయాయనమః
ఓం దుం హ్రీం శ్రీం సీం శిరసేస్వాహా
ఓం దుం హ్రూం శ్రూం సూం శిఖాయై వషట్
ఓం దుం హ్రైం శ్రైం సైం కవచాయహుం
ఓం దుం హ్రౌం శ్రౌం సౌం నేత్రత్రయాయవౌషట్
ఓం దుం హ్రః శ్రః సః అస్త్రాయఫట్

## దిగ్బంధనము

ఓం దుం హ్రీం శ్రీం సౌః ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధ్యానము

శ్లో॥ కీలాలాభాంకటాక్షై రరికులభయదాం మౌళిబద్ధేందు ఖండాం ।
శంఖం చక్రం కృపాణం త్రిశిఖమపికరై రుద్వహంతీం త్రినేత్రాం ।
సింహస్కంధాధిరూఢాం త్రిభువనమకిలం తేజసాపూరయన్తీం
ధ్యాయేద్దుర్గాంజయాఖ్యాం త్రిదశపరివృతాం సేవితాం సిద్ధికామైః ।
"ఏవం ధ్యాత్వా, లమిత్యాది మానసోపచారై స్సంపూజయేత్

## మూల మంత్రము

ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం సౌః దుం విజయదుర్గే సర్వత్ర యశో విజయం దేహి దేహి స్వాహా ॥

విజయదుర్గా మాలానమను : అం హ్రీం క్రోం శ్రీం హ్రీం సౌః దుం విజయదుర్గే ప్రపంచాక్రమిత భూనభోంతరాళ వ్యాప్త శరీరిణీ, మమ శత్రు కార్య విధ్వంసిని, మమకార్య సిద్ధికరి, సకలరిపు మదభంజని మమ లోకేవా సభాయాం రాజద్వారే వ్యవహారే వ్యాపారే వాదే వివాదేచ సర్వదా యశోవిజయం దాపయ దాపయ హ్రీం హుంఫట్ స్వాహా ॥

## మంత్ర సిద్ధి క్రమము

శ్లో॥ బాణలక్షం జపేన్మంత్రం ఘృతేనజుహుయాత్తతః ।
దశాంశం సంస్కృతేవహ్నౌ బ్రాహ్మణానపిభోజయేత్ ॥
ఏవం సిద్ధమర్మంత్రీతతః కామ్యానిసాధయేత్ ॥

తా · విజయదుర్గా దేవీ యంత్రమును ప్రతినిత్యమూ యధాశాస్త్రీయముగ పూజించుచు పురశ్చరణ విధుల ననుసరించి ఐదు లక్షల పర్యాయములు మూలమంత్ర జపమును, జపదశాంశము ఆజ్యముతో హోమమును, హోమదశాంశము, తర్పణమును

తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము విప్రభోజనమును యథావిధిగ జేసిన ఎడల మంత్రసిద్ధి యగును. మంత్రసిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును

## మంత్ర ప్రయోజన క్రమము

శ్లో॥ మంత్రంజపిత్వా శతృఘ్నం శత్రూన్హన్యాద శేషతః
ఆహవేప్రవి శేద్యో వైతత్రాపి విజయీ భవేత్ ॥

తా శ్రీ విజయదుర్గా యంత్రమును యథాశాస్త్రీయముగ పూజ చేసి, విజయదుర్గా మంత్రమును జపము జేసి, యుద్ధ రంగములో ప్రవేశించిన యెడల సమస్త శతృవులను నశింప జేసి విజయమును బొందువాడగును.

శ్లో॥ అస్త్రయే దస్త్రశస్త్రాణి జయార్థీవిద్యయాఽనయా ॥


తా . ఈ విజయదుర్గా మంత్రముచే అస్త్రములను గాని, శస్త్రములను గాని కల్పోక్తప్రకారము అభిమంత్రించి ప్రయోగించిన యెడల శతృవులు నశింతురు విజయము సమకూరును.

ఈ విజయదుర్గా యంత్రమును ఒక రేకుపై వైచి, దానికి యంత్ర సంస్కార కర్మలో చెప్పబడిన ప్రకారము ఐదు సంస్కారములను చేసి, యంత్ర చైతన్య ప్రాప్తికిని, బలవీర్య వివర్ధనార్థమును మూలమంత్రమును 40000 పర్యాయములు జపమును ప్రాణ ప్రతిష్ఠాదులును వ్యాపారమును జేసి అంత్యమున 1000 పర్యాయములు సంపాతాజ్యహోమము చేసి, ఆ యంత్రమునకు ధారాదత్తము చేసి ధరించిన యెడల శత్రునాశనము, శత్రువులకు పరాభవమును ధైర్య విజయోత్సాహములు మున్నగునవి గలుగును. ఈ విజయదుర్గా ప్రయోగములు శారదా తిలకము, తంత్రసారము, అధర్వణ రహస్యము మున్నగు గ్రంథములయందు విస్తారముగా చెప్పబడి వున్నవి గాన నచ్చట చూడగలరు

## శ్రీ గిరిదుర్గా యంత్రము

ఈ గిరిదుర్గా యంత్రమును పూజచేయుచు గిరిదుర్గా మంత్రము నుపాసించిన యెడల శత్రుక్షయమగును. ఈ గిరిదుర్గా మంత్రయంత్రములు ప్రబలమైన శత్రువులను నశింపజేయుటలో నగ్రగణ్యమైనవి.

ఈ గిరిదుర్గా యంత్రమును రాగిరేకుపై వేయించిగాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియై యున్న గిరిదుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతః కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పం,



ఫలం, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని సమర్పించి, భక్తి శ్రద్ధలతో నమస్కరించి ధ్యానము చేయుచున్న యెడల శత్రునాశనమగును. తనను చూచినంతలోనే శత్రువులు భయకంపితులగుచుందురు.

మఱియు ఈ గిరిదుర్గా యంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు, మూలమంత్రమును జపము చేయుచున్న యెడల బలవద్విరోధములు శతృక్షయము గలుగును.

మఱియు నీ యంత్రమునకు ప్రాణప్రతిష్ట జీవన్యాస కళాన్యాసాదికములు, కల్పములో చెప్పబడిన ప్రకారము ఆవరణ నపర్య మున్నగు నపర్యలను యధాశాస్త్రీయముగ జేయుచు "ఆం హ్రీం క్రోం ఓం దుం హ్రీం గిరిదుర్గే స్ఫుర స్ఫుర ప్రస్ఫురకోటిసూర్య ప్రభా భాసురీ మమశత్రూన్ భస్మీకురు భస్మీకురు హుం ఫట్ స్వాహా" అను మంత్రమును జపము చేయుచున్న యెడల శత్రువుల వలన గలుగు సమస్త

కష్టనష్టములు తొలగుటయేగాక సాధకుని చూచినంతలో శత్రువులు భయకంపితుల గుదురు శత్రునాశనమగు చుండును ఈ గిరిదుర్గా మంత్ర యంత్రముల నుపాసించువారికి శత్రువు వలన గలుగు వివిధోపద్రవ మహోపద్రవములు గలుగనేరవు. ఈ గిరిదుర్గా మంత్రము నుపాసించిన వారిని ద్వేషించిన జనులుగూడ నశింతురు

## శ్రీ గిరిదుర్గా పంచపూజలు

ఓం లం పృథివీ తత్త్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మికాయై శబ్దతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తేజస్తన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్త్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై అమృతోపహార నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్త్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ గిరిదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ గిరిదుర్గామంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్ అముకగోత్రః అముక నామధేయోఽహం, మమాఽత్మనః సకుటుంబస్య శ్రీగిరిదుర్గా పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ గిరిదుర్గాప్రసాదసిద్ధ్యర్థం శ్రీ గిరిదుర్గాపరమేశ్వరీప్రసాదేన మమదూషకానాంనిందకానాం కుమతీనాం ప్రతివాదినాం సర్వేషాం శత్రూణాం నాశన పూర్వకం మమలోకేవాసభాయాం వ్యవహారేచ సర్వత్రసర్వదా యశోవిజయ ప్రాప్త్యర్థం శ్రీ గిరి దుర్గా మంత్ర ముపాసిష్యే ॥

## ఋష్యాది న్యాసము

అస్య శ్రీ గిరిదుర్గాపరమేశ్వరీ మహామంత్రస్య

ఓం బ్రహ్మణే ఋషయేనమశ్శిరసి ।

జగతీ ఛందసేనమో ముఖే

శ్రీ గిరిదుర్గాపరమేశ్వరిదేవతాయై నమోహృదయే ।

ఓం దుం బీజాయ నమోనాభౌ
ఓం హ్రీం శక్తయే నమోగుహ్యే ।
ఓం హుం ఫట్ స్వాహా కీలకాయ నమః పాదయోః
శ్రీ గిరిదుర్గాపరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ॥

## కరన్యాసము

ఓం అం దుం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః
ఓం ఈం దుం హ్రీం తర్జనీభ్యాం నమః
ఓం ఊం దుం హ్రూం మధ్యమాభ్యాం నమః
ఓం ఐం దుం హ్రైం అనామికాభ్యాం నమః
ఓం ఔం దుం హ్రౌం కనిష్ఠి కాభ్యాం నమః
ఓం అః దుం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః

## హృదయన్యాసము

ఓం అం దుం హ్రాం హృదయాయనమః
ఓం ఈం దుం హ్రీం శిరసేస్వాహా
ఓం ఊం దుం హ్రూం శిఖాయైవషట్
ఓం ఐం దుం హ్రైం కవచాయహుం
ఓం ఔం దుం హ్రౌం నేత్రత్రయాయవౌషట్
ఓం అః దుం హ్రః అస్త్రాయఫట్

## దిగ్బంధనము

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః

## ధ్యానము

శ్లో॥ దూర్వానిభాం త్రినయనాం విలసత్కిరీటాం
శంఖాబ్జ ఖడ్గ శర ఖేటక శూల చాపాన్
సంతర్జనీంచ దధతీం మహిషాసనస్థాం
దుర్గాం నవార్ణకుల పీఠ గతాం భజే ఽ హం ॥
ఏవం ధ్యాత్వా లమిత్యాది మానసోపచారైస్సంపూజయేత్ ।

## మూల మంత్రము

ఓం అం హ్రీం క్రోం ఓం దుం హ్రీం గిరి దుర్గేస్ఫురస్ఫుర ప్రస్ఫుర ప్రస్ఫుర కోటి సూర్య ప్రభా భాసురీ మమ శత్రూన్ భస్మీకురు భస్మీకురు హుం ఫట్ స్వాహా ॥

## అన్య మంత్రః

అధర్వణ రహస్యాగమేః ఓం ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం ఓం గిరి దుర్గేచండరోషిణి రుద్రాణిక పాలినిజ్వాలా ముఖి ఏహ్యేహి అముకంతే పశుందదామి అముకస్య జీవం నికృంతయ అమిత జీవాపహారిణి హుంఫట్ ఓం భూర్భువస్వః ఫట్ స్వాహా రుధిరం పిబమారవాదిని మమ శత్రుం ఛేదయ ఛేదయ పిబశోణితం హుంఫట్ స్వాహా

## మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ లక్షద్వయం జపేన్మంత్రం జుహుయాత్తద్దశాంశతః
తిలైస్సతండులై ర్దేవి పురశ్చర్యావిధానతః ॥
ఏవ మారాధితా దుర్గా సిద్ధాభవతి మంత్రిణాం ॥

తా : శ్రీ దుర్గా కల్పములో చెప్పబడిన పురశ్చరణ విధుల ననుసరించి ఈ గిరి దుర్గా యంత్రమునకు త్రికాలములయందును యధాశాస్త్రీయముగ పూజ చేయుచు పై గిరిదుర్గా మూల మంత్రములలో నేమంత్రము నైనను రెండు లక్షల పర్యాయములు జపము చేయవలయును. పిమ్మట నువ్వులు, బియ్యము నేతిలోకలిపి ఇరువదివేల పర్యాయములు హోమమును, హోమదశాంశము గోక్షీరముతో తర్పణమును, తర్పణదశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూతతృప్తియు చేసి కామ్యకర్మలను సాధించవలయును

## మంత్ర ప్రయోజన క్రమము


మంత్ర సిద్ధియైన పిమ్మట సాధకుడు అష్టమి మంగళవారముగాని, చతుర్దశీ మంగళవారమునగాని, పుష్యార్క యోగమునందుగాని కంఠములోతు నీళ్ళలో యుండి కల్పములో చెప్పబడిన ప్రకారము మనస్సునందు భావించుకొని, పై మూల మంత్రములో నేమంత్రమునైనను పదివేల పర్యాయములు జపము చేసిన యెడల శత్రుక్షయమును బొందువాడగును.

సాధకుడు ఈ గిరిదుర్గా యంత్రముపై సాధ్యనామమును సంపుటముచేసి ప్రేతవస్త్రము నందు చితాభస్మముతో కాకి ఈక కలముతో వ్రాసి, ఆ యంత్రమును అర్ధరాత్రి సమయము నందు కల్పములో చెప్పబడిన ప్రకారము అర్చనచేసి, ప్రేతాగ్ని పై భస్మము చేసిన యెడల శతృక్షయమగును

సాధకుడు శ్మశానమునందలి నిప్పును తెచ్చి ఒక నదీ తీరమునందు ఆ నిప్పుతో యధాశాస్త్రీయముగా అగ్నిస్థాపన చేసి, చంద్ర సమిధలతో అగ్నిని ప్రజ్వలింపచేసి, అందు మూలమంత్రముతో వెయ్యి పర్యాయములు వేపనూనెతో హోమము చేసిన యెడల శత్రుక్షయ మగును.

ఉషః కాలమునందు బొడ్డులోతు జలములో నిలుచుండి దినము ఒక్కంటికి వెయ్యి పర్యాయములు చొప్పున మూడు మాసములు విడవకుండా ప్రతినిత్యము జపము చేయుచున్న యెడల శతృసముదాయము నశించును.

## శ్రీ వనదుర్గా యంత్రము



శ్రీ వనదుర్గాదేవి యొక్క యంత్రమును పూజించును, వనదుర్గాదేవి మంత్రమును జపము చేయుచున్న యెడల ఎట్టి కఠినతర కార్యమునైనను సులభముగ సాధించవచ్చును. శత్రు విజయమును కల్గించుటలో నీ యంత్రమగ్రగణ్యమైనది.

ఈ వనదుర్గా యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ వనదుర్గా మహాదేవికి ప్రతినిత్యము ప్రాతస్సాయం కాలములందు భక్తి శ్రద్ధలతో "పత్రం, పుష్పం, ఫలం,

తోయం" అను న్యాయాను సారం పత్రము, పుష్పము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని యథాశక్తిగ సమర్పించి నమస్కరించుచున్నయెడల సర్వజన వశ్యము సకలజనమోహనము, శత్రుమోహనము, వ్యాజ్యములలో జయము మున్నగునవి గలుగును.

ఇంతియేగాక యంత్రమునకు వనదుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారముమూల మంత్రమును జపముచేయుచు, యదావిధిగా పంచపూజలు చేయుచున్న యెడల బలవద్వి రోధములు, నశించుట, శత్రువులు భయకంపితులగుట, అష్టసిద్ధులు కలుగును.

మఱియు నీ యంత్రమునకు వనదుర్గాకల్పములో చెప్పిన ప్రకారము ప్రాణప్రతిష్ట జీవన్యాస - కళాన్యాసాదులు, అమ్నాయ సపర్య ఆవరణార్చనం మున్నగుసపర్యలు యథా శాస్త్రీయముగ జేయుచు "ఓం శ్రీం హ్రీం క్లీం దుం ఉత్తిష్ఠ పురుషికిం స్వపిషిభయం మేసముపస్థితం యది శక్యమశక్యంవా తన్మే భగవతి శమయ స్వాహా" అను మూల మంత్రమును న్యాస పూర్వకముగా జపము చేయుచున్నయెడల వివిధోపద్రవములు, కష్టనష్టములు, దారిద్ర్యము శత్రుభయము, అనారోగ్యబాధలు మున్నగునవి తొలగిపోయి సర్వత్రసౌఖ్యము, ఐశ్వర్యము, శత్రువిజయము, దీర్ఘాయుర్ధాయము కలుగును. ఈ యంత్రసహాయముతో ఎట్టి కఠిన కార్యమైనను సులభముగ సాధించగలుగుదురు.

## శ్రీ దీపదుర్గా యంత్రము


శ్రీ దీపదుర్గా దేవి భూత భవిష్యద్వర్తమానములను ప్రబోధించుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ దీపదుర్గా యంత్రమును పూజించుచు దీప దుర్గామంత్రమును పాసించువారు సులభముగా అతీతానాగత వర్తమానముల యందలి వివిధ విషయములను సులభముగా తెలుపగలుగుదురు

ఈ దీపదుర్గా యంత్రమును రాగిరేకుపై చెక్కించి, శిల్పిహత శస్త్రఖాత తపనాదిదోష నివృత్తికై పంచగ వ్యములతోను, పంచామృతముతోను అధర్వణా గమములో చెప్పబడిన ప్రకారము అభిషేకాదులను మార్జన సంస్కారములను యంత్రరాజాయ విద్మహె వరప్రదాయ ధీమహి తన్నో యంత్రః ప్రచోదయాత్" అని యంత్రమును స్పృశించుచు, 108 పర్యాయములు యంత్రము నభిమంత్రించ వలయును పిమ్మట సంజీవనీ మంత్రమును 108 పర్యాయములు జపము చేసి



యంత్రమునకు జీవత్వమును కల్పించి, యంత్రచైతన్య ప్రాప్తికిని, బలవీర్య వివర్ధనార్థమును "అం హ్రీం క్రోం దుం దీపదుర్గే ఏహ్యేహి అవేశయ అవేశయ క్రోం దుం దుర్గే క్రం హ్రీం అం హ్రీం హుం ఫట్ స్వాహా" అను మూలమంత్రమును 1128 పర్యాయములు జపము చేసి, పిమ్మట యంత్రమునకు, ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస ప్రాణన్యాస కళాన్యాసాదులను యధాశాస్త్రీయముగజేసి దీపదుర్గా కల్పములో చెప్పబడిన ప్రకారము అవరణ నవర్యను చేసి, యధావిధిగా షోడశోపచార పూజలు చేయవలయును. పిమ్మట మూల మంత్రముచే దీపదుర్గాదేవి నుపాసింపవలయును. ఈ ప్రకారముగా సాధకుడు జేసిన యెడల దీపదుర్గాదేవి ప్రసన్నమై సాధకుని చెవి యందు భూత భవిష్యద్వర్తమానముల యందు గల వివిధ వార్తలను, వృత్తాంతములను చెప్పుచుండును. దూర శ్రవణాది సిద్ధులుగూడ సాధకునకు గలుగకలవు.

# శ్రీ శూలినీ దుర్గా యంత్రము




ఈ శూలినీ దుర్గాదేవి భూత ప్రేత పిశాచాది బాధలను, యక్షరాక్షస వినాయకాదులచే సంప్రాప్తమైన అదిభౌతికాది దుఃఖములను తొలగించుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ శూలినీ దుర్గాదేవి యంత్రమును పూజించుచు మంత్రమును జపము చేయుచున్న యెడల సులభముగ దుఃఖముల నండి విముక్తుడై ఆరోగ్యమును సుఖమును, ఐశ్వర్యమును బడయవచ్చును.

ఈ శ్రీ శూలినీ దుర్గాదేవి యొక్క యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియైయున్న దుర్గాదేవిని ప్రతి నిత్యము "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలం, ఉదకము, అక్షతలు, కుంకుమ మున్నగువానిని సమర్పించి, భక్తి శ్రద్ధలతో నమస్కరించుచున్న యెడల వివిధోపద్రవములు, అనారోగ్యాదికములు, శత్రువృద్ధి రోగబాధలు మున్నగునవి తొలగిపోవును.

మఱియు ఈ యంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల ప్రబల దుఃఖములు; బలవద్విరోధములు, కష్టనష్టములు మున్నగు నవి తొలగి సౌఖ్యారోగ్య విజయములు గలుగును

మఱియు ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణ ప్రతిష్ఠ - జీవన్యాస - కళాన్యాసాదులుజేసి, శూలినీ దుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారము ఆవరణ సపర్యాదులను చేసి ఓం హ్రీం దుం జ్వల జ్వల శూలినీ దుష్ట గ్రహాన్ హుం ఫట్ స్వాహా'' అను మంత్రమును జపము చేసిన యెడల అపమృత్యుభయములు, దీర్ఘరోగములు, అనారోగ్యాది బాధలు భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాదుల వలన గలిగిన వివిధోపద్రవములు, అభిచారిక జ్వరములు మున్నగునవి తొలగి ఆరోగ్యము, సుఖము, సౌఖ్యము, దీర్ఘాయుర్దాయము మున్నగునవి గలుగును.

## శ్రీ అసురీ దుర్గా యంత్రము



ఈ అసురీ దుర్గాదేవి వశ్యాకర్షణ సమ్మోహనములను జేయుటలో నగ్రగణ్యమైనది. ఈ అసురీ దుర్గాదేవి యొక్క యంత్రమును పూజించుచు, ఆసురీ దుర్గామంత్రము నుపాసించువారు వశ్యాకర్షణ సమ్మోహనకర్మల నతిసులభముగా సాధించగలుగుదురు.

ఈ ఆసురీదుర్గా యంత్రమును ఒక రాగి రేకుపై వేచిగాని, ఈ యంత్రకాగితము నేపటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ ఆసురీ దుర్గాదేవికి ప్రతినిత్యము ప్రాతః కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము, పత్రము, పుష్పము, ఫలము, ఉదకం, అక్షతలు, కుంకుమ మున్నగువానిని భక్తిశ్రద్ధలతో సమర్పించి, ధ్యానము చేసి యెడల సర్వజన సమ్మోహనముల వశీకరణ మున్నగునవి గలుగును

మఱియు శ్రీ అసురీదుర్గా యంత్రమును ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు మూలమంత్రమును 128 పర్యాయములు జపము చేయుచున్న యెడల సర్వజనవశ్యము, రాజవశ్యము, శతృసమ్మోహనము కార్యసిద్ధి కలుగును.

ఇంతియేగాక నీ ఆసురీ దుర్గా యంత్రమునకు ఆసురీ దుర్గాకల్పములో చెప్పబడిన ప్రకారము ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస - ప్రాణాన్యాస కళాన్యాసాదులు ఆవరణసపర్య మున్నగువానిని యధాశాస్త్రీయముగ జేయుచు "అం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం ఆసురీ దుర్గే ఓం కటు కేకటుక పత్రే సుభగే ఆసురీ రక్తేరక్త వాససి అధర్వణస్య దుహితః అఘోరకర్మకారికే అముకస్య గతిం దహ దహ హన హనపచపచ మధ మధ తావద్ద హదహతావత్స చపచయా వన్మేవశ మానయస్వాహా" అను మంత్రమును ఉపాసించిన యెడల గొప్ప వశీకరణ సామర్థ్యము సర్వజన సమ్మోహనము, జానపద, నగర, పట్టణాది సమ్మోహనము, రాజవశ్యాకర్షణ సమ్మోహనములు మున్నగువానిని అత్యంత సునాయసముగ సాధించవచ్చును.

## శ్రీ ఆసురీ దుర్గా పంచపూజలు

ఓం లంపృధ్వితత్త్వాత్మి కాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్త్వాత్మి కాయై శబ్దతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్త్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యైధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్త్వాత్మికాయై తైజసతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై అమృతోప హారనైవేద్యం పరికల్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వర్యై తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః ॥

## శ్రీ ఆసురీదుర్గా మంత్ర విధానము

ఆచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య శ్రీమాన్అముక గోత్రః అముక శర్మ వర్మాదిరహం మమాఽఽత్మనః సకుటుంబస్య శ్రీ ఆసురీదుర్గాపరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ ఆసురీదుర్గా ప్రసాదసిద్ధ్యర్థం శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ ప్రసాదేనమమ వివిధ జానపద నగర పట్టణాదిషువిద్యమానసకల స్త్రీ పురుష వశ్యాకర్షణ సమ్మోహన సిద్ధ్యర్థం శ్రీఆసురీదుర్గా మహామంత్ర ముపాపిషే ॥

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ మహామంత్రస్య। అంగిరోఋషయే నమశ్శిరసి।
అనుష్టుప్ఛందసే నమో ముఖే ।
శ్రీ ఆసురీ దుర్గాపరమేశ్వరీ దేవతాయై నమో హృదయే ।
ఓం దుం బీజాయ నమో నాభౌ ।
ఓం అపశ్శక్తయే నమో గుహ్యే ।
ఓం స్వాహా కీలకాయనమః పాదయోః ।

మమ శ్రీ ఆసురీదుర్గా పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థే జపే వినియోగాయ నమస్సర్వాంగే ॥

## కరన్యాసము

ఓం కటుకే కటుక పత్రే హుంఫట్ స్వాహా అంగుష్ఠాభ్యాంనమః ।
సుభగే ఆసురీ హుంపట్ స్వాహా తర్జనీభ్యాం నమః ।
రక్తేరక్త వాసపిహుంఫట్ స్వాహా మధ్యమాభ్యాం నమః
అధర్వణస్యదుహితః హుంఫట్ స్వాహా అనామికాభ్యాం నమః ।
అఘోర అఘోర కర్మకారికే హుంఫట్ స్వాహా కనిష్ఠికాభ్యాం నమః ।
అముకస్యగతిం దహ దహ హన హనపచపచమధ మధ
తావద్దహ తావద్దహ యావన్మేశశమానయ స్వాహా కరతలకరపృష్ఠాభ్యాంనమః

## హృదయన్యాసము

ఓం కటుకే కటుకపత్రే హుంఫట్ స్వాహా హృదయాయనమః
సుభగే ఆసురీ హుంఫట్ స్వాహా శిరసే స్వాహా

రక్తే రక్త వాససి షుంఫట్ స్వాహా శిఖాయైవషట్
అధర్వణస్య దుహితః హుంఫట్ స్వాహా కవచాయహుం
అఘోరే అఘోర కర్మకారికే హుంఫట్ స్వాహా నేత్రత్రయాయ వౌషట్
అముకస్యగతిం దహ దహ దహ హన హన పచ పచ మథ మథ
తావద్దహ తావద్దహ యావన్మేవశమానయస్వాహా అస్త్రాయఫట్ ॥

## దిగ్బంధనము

ఓం దుం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధాన్యము

శ్లో॥ బాలేందు శ్వేతవర్ణాం వికసితనయనాం వామహస్త త్రిశూలాం
దక్షేస్థాల్యంకుశాఢ్యాం హృదరుణ వదనాం నాగయజ్ఞోపవీతాం ।
నానాలంకార యుక్తాం సులలితవదనాం తుర్యవేదస్యపుత్రీం
దుర్గాం పద్మాసనస్థా మఖిలవశకరీం మాసురీ త్వాం నమామి ॥
ఏవంధ్యాత్వా,తతః పంచోపచారై స్సంపూజయేత్ ॥

## మూలమంత్రము

ఆం హ్రీం క్రోం హ్రీం శ్రీం దుం ఆసురీదుర్గే ఓం కటుకే కటుకపత్రే సుభగే ఆసురీరక్తే రక్తవాససి అధర్వణస్య దుహితః అఘోర అఘోర కారికే అముకస్య గతిం దహ దహ హన హన పచపచమథ మథ తావద్దహ తావద్దహయావన్మే శమానయస్వాహా

## తంత్ర రహస్యే మంత్రంతరోప్యుక్తోయథా

ఆం హ్రీం క్రోం ఓం దుం హ్రీం శ్రీం క్రోం ఆసురీ దుర్గాయై ఆసాధ్య కార్యసాధిన్యైశత్రు విమర్దనాయై హ్రీం హుం ఫట్ స్వాహా ॥

## మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ లక్షమేకం జపేన్మంత్రం పురశ్చర్యావిధానతః ।
జుహుయాద్పాయసేన దశాంశం విజితేంద్రియః ।
ఏవం సిద్ధమనుర్మం త్రీతతః కామ్యాన్ సుసాధయేత్॥

తా : పురశ్చరణ విధుల ననుసరించి ప్రతినిత్యము అధర్వణ రహస్యగమ మందలి శ్రీఆసురీ దుర్గా కల్పములో చెప్పబడిన ప్రకారము శ్రీ అసురీ దుర్గాదేవికి యుదాశాస్త్రీయముగ సమగ్ర సపర్యలను చేయుచు మూలమంత్రములను లక్షపర్యాయములు జపమును, జపదశాంశమైన పదివేల పర్యాయములు పాయసముతో హోమమును, హోమదశాంశము తర్పణమును, తర్పణ దశాంశము మార్జనమును, మార్జనదశాంశము భూతతృప్తియు జేసిన యెడల మంత్రసిద్ధి యగును. మంత్ర సిద్ధియైన పిమ్మట కామ్యకర్మలను సాధించవలయును.

## మంత్ర ప్రయోజన క్రమము

శ్లో॥ కుర్వన్తి భూమి పాలానాం రాజవశ్యం కరోతివా ॥
జుహుయాదాసురీపిష్ట మాజ్యేనసహితం బుధః ॥
సాధ్యస్య ప్రతిమాంకృత్వా పాదేవా క్రమ్యతాం తతః ॥

అర్కేంధనేనప్రజ్వాల్య, ఆసురీపిష్టేన సాధ్యక ప్రతిమాం కృత్వా, అర్వసమిధః ప్రజ్వాల్య, దక్షిణ పాదమా క్రమ్య ఘృతాక్తాం ముక్తకేశో దక్షిణాభిముఖో రక్తవాసా వామ హస్తేనఫట్ పల్లవం సంయోజ్యజుహుయాత్ ॥ శస్త్రేణఛిత్వా అష్టోత్తర శతం హోమం కుర్యాత్ సప్తాహేన వశీభవతి ॥

తా : మంత్రసిద్ధియైన సాధకుడు ఆవాలు, నెయ్యి ఈ రెంటిని మిక్కిలి మెత్తగా నూరి, దానితో సాధ్యాకృతిగ ప్రతిమను చేయవలయును పిమ్మట యథావిధిగా ఆ ప్రతిమకు ప్రాణ ప్రతిష్ఠను చేసి, పిదప మూలమంత్రమును జపించవలయును. తరువాత జపదశాంశము ఆసురీ పిష్టముతో హోమము చేయవలయును. అనంతరము జిల్లేడు సమిధను వెలిగించి వానితో ఆసురీపిష్టము గూడ చేర్చి 128 పర్యాయములు హోమము చేయవలయును. ఈ ప్రకారముగా ఏడు దినములు చేయవలయును. రాజవశ్యము మహారాజవశ్యము మున్నగునవి గలుగును.

## శ్రీ జ్ఞాన దుర్గా యంత్రము

ఈ జ్ఞానదుర్గాదేవి జ్ఞానసిద్ధిని, సమస్త విద్యలను ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది. ఈ జ్ఞానదుర్గా యంత్ర మంత్రములనుపాసించిన యెడల విమర్శనాశక్తి వాక్పటుత్వము మున్నగునవి గలుగును.


ఈజ్ఞాన దుర్గాదేవి యొక్క యంత్రమును రాగిరేకుపై చెక్కించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రియైన జ్ఞానదుర్గాదేవికి ప్రాతః కాలమందు ప్రతినిత్యము "పత్రం పుష్పం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు మున్నగువానిని భక్తి శ్రద్ధలతో సమర్పించి ధ్యానము చేసిన యెడల విద్యాభివృద్ధి - సమయస్ఫూర్తి పరీక్షల యందు జయము జ్ఞానవృద్ధి గలుగును

మరియు ఈ జ్ఞాన దుర్గా యంత్రమునకు ప్రతినిత్యము పంచపూజలు చేయుచు మూల మంత్రమును 128 పర్యాయములు జపము చేసిన యెడల ధీశక్తి, మేధోవృద్ధి, ఇంద్రియ పటుత్వము, జ్ఞానసిద్ధి, పరీక్షలలో విజయము విద్యాభివృద్ధి మున్నగునవి గలుగును.



ఇంతియేగాక ఈ జ్ఞానదుర్గా యంత్రమునకు కల్పములో చెప్పబడిన ప్రకారము ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస - కళాన్యాసాదులు, ఆవరణ సపర్య మున్నగువానిని జేసి యధాశాస్త్రీయముగ షోడశోపచార సపర్యను జరిపి "అం హ్రీం క్రోం ఐం దుం ఐం జ్ఞానదుర్గే సకల విద్యాప్రదే దుం హ్రీం అం హుం ఫట్ స్వాహా" అను మూల మంత్రమునుపాసించిన యెడల జ్ఞానవంతులు, విద్యావంతులు నగుటయేగాక ఓజోవంతులు తేజోవంతులు, బ్రహ్మవర్చస్కులునై ప్రకాశించు చుందురు. ఈ యంత్రమును పూజించుట వలన విద్యావ్యాప్తి, మేధోవృద్ధి, సమయస్ఫూర్తి ధారణాశక్తి, గద్యపద్యరచనా చాతుర్యము వాక్సిద్ధి, వక్తృత్వము, మున్నగునవి సులభముగా సంప్రాప్తమగును.

# శ్రీ భువనేశ్వరీకక్షపుటి యంత్రము



కక్షపుటి యంత్రములనగా బీజములను సంఖ్యలుగ పరివర్తన మొనర్చి సాధకులకు సులభ సాధ్యములై శీఘ్రసిద్ధి ప్రదంబులగుచు, పరవిద్యా భక్షిణ్యాది దుష్టశక్తుల చేత శత్రుకృతకార్యముల కభేద్యమగునటుల నిర్మింపబడినవి. ఎట్టి కఠినతరమైన కార్యమునైనను సులభముగ సాధించుటకు వలయు కక్షపుటి యంత్రములు, వాని సాధనోపాయములు, విధానములు శ్రీ నాగార్జున సిద్ధుడు తన కక్షపుటి తంత్రములో సవిస్తరముగ కామానాభేదముచే రమారమి 2500 యంత్రములను వెల్లడించియున్నారు. అందొకవశ్యకర యంత్రము నుద్ధరించి ప్రచురించబడినది.


ఈ భువనేశ్వరీ కక్షపుటీ యంత్రమును భూర్జపత్రముపై వ్రాసిగాని, రాగిరేకుపై వేయించిగాని, ఈయంత్ర కాగితము నేపటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠానమై యున్న భువనేశ్వరీదేవిని లెస్సగా ధ్యానము చేసి, పత్రం పుష్పం ఫలం తోయం అన్నట్లు

భక్తి శ్రద్ధలతో పత్రము, పుష్పం, ఫలము, ఉదకము మున్నగు వానిని సమర్పించి నమస్కారము చేసిన యెడల సర్వ జనవశ్యము, రాజశ్యము, కార్యసిద్ధి కలుగును.

ఇంతియేగాక, ఈ యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ చేసి, పంచపూజలు చేసిన పిమ్మట మూల మంత్రమును యధాశక్తిగ జపము చేసిన యెడల మనోవాంఛాసిద్ధి, సర్వజన స్వాయత్తీ కరణము రాజవశ్యము కలుగును.

మరియు ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ, జీవన్యాస, కళాన్యా సాదులు, షోడశోపచార సపర్యలుగావించి ఓం హ్రీం ఓం అను మూలమంత్రమును యధాశక్తిగా జపము చేసిన యెడల సర్వజన ధన మన హృదాది స్వాయత్తీకరణము, గొప్ప వశీకరణ సామర్థ్యము, రాజవశ్యము, కార్యసిద్ధి, సభాపూజ్యత మున్నగునవి గులుగును.

## శ్రీ ఇంద్రాక్షీ యంత్రము



ఈ ఇంద్రాక్షీ యంత్రము ధనాకర్షణము చేయుటలోను, శత్రుసంహారము చేయుటలోను జ్వరాది బాధలను, దృష్టి దోషాది పీడలను, సర్వారిష్టములను తొలగించుటలోను అగ్రగణ్యమైనది. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించి గాని ఈ యంత్రాధిష్ఠాత్రియైన ఇంద్రాక్షీదేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రాను సారము పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, పసుపు, కుంకుమ మున్నగు వానిని భక్తి శ్రద్ధలతో ప్రతి నిత్యము ఉదయాస్తమయములందు సమర్పించి, నమస్కారము చేయుచు, ధ్యానము చేయుచున్న యెడల శత్రునాశనము గలుగును. రాజభయ చోరభయములు జ్వరాద్యుపద్రవములు, అభిచారిక జ్వరములు నశించును.

మరియు నీ యంత్రమునకు ప్రతినిత్యము యధావిధిగ పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వ్యవహారాదులలో విజయము, శత్రుస్తంభనము, శత్రుకృత కార్యములకు విఘ్నములు అభిచార జన్యదోష నివృత్తి గలుగును.

ఇంతియేగాక నీ యంత్రమునకు యధావిధిగ ప్రాణప్రతిష్ఠ, జీవన్యాస కళాన్యాసాదులు జేయుచు ఆవరణా ర్చనముజేసి, పిమ్మట "ఓం హ్రీం శ్రీం క్లీం ఇంద్రాక్షీ రుద్రాణీ జృంభిణీ స్తంభినీ మోహినీ సర్వారిష్ట నివారిణీ, శత్రుగణ సంహారిణీ ఓం ఆం క్రోం హ్రీం సమ్మోహిన్యై నమఃస్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేసి, మూల మంత్రమును జపము చేయుచున్న యెడల రాజభయ, శత్రుభయ, గ్రహభయ జ్వరభయాదు లుండవు. మరియు సర్వజన మోహనము, సంకల్పవృద్ధి, ఐశ్వర్యము మున్నగునవి గలుగును. ఈ యంత్రము గ్రామ దేవాలయములో వేయుట కుపరించును. ఇది శత్రుసంహారమునకు అభిచారజన్యదోషము నివృత్తికి గొప్పగా ఉపకరించును.

## శ్రీ ప్రత్యంగిరా యంత్రము

ఈ ప్రత్యంగిరా దేవత శత్రుసంహారమును శత్రు విజయమును కలుగజేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈ ప్రత్యంగిరాదేవి తామసవిద్యలలోని దగుటచే బహు జాగరూకతతో భక్తి శ్రద్ధలతో ఉపాసించవలయును. ఈ ప్రత్యంగిరా దేవిని ఉపాసించిన యెట్టిగురుతర కార్యము నైనను బహు సులభముగా సాధించవచ్చును.

ఈ యంత్రమును రాగి రేకుపై వేయించి గాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠానమైయున్న ప్రత్యంగిరాదేవిని ప్రతినిత్యము



ప్రాతఃకాలమునందు ధ్యానముచేసి పత్రం పుష్పం ఫలం తోయం, అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ సమర్పించి నమస్కరించుచున్న యెడల శతృవిజయము శత్రు నాశనము గలుగుచుండును.


మరియు నీ యంత్రమునకు ప్రతినిత్యము యధావిధిగా పంచపూజలు చేయుచున్న యెడల ప్రబల శతృవిజయము, శతృవులు భయకంపితులగు చుండుట, వ్యవహారాదులలో విజయం, సర్వత్ర సౌఖ్య విజయోత్సాహములు కలుగుచుండును.

ఇంతియేగాక నీయంత్రమునకు యధాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస - కళాన్యాసాదులు చక్కగాజేసి, ఓం హ్రీం యాం కల్పయంతి నోరయః క్రూరాంకృత్యాం వధూ మివహ్రాం బ్రహ్మణాం అపనిర్ణుద్మః ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం అనుమూల మంత్రముతో షోడశోపచార సపర్యలు గావించుచు మూలమంత్రమును యధాశక్తిగా జపము చేయుచున్న యెడల శతృపరాభవము, శతృవినాశము, సాధకుని చూచినంతనే

శత్రువులు భయకంపితులగు చుండుట భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షస యక్ష యమదూత శాకినీ ఢాకినీ కామినీ మోహిన్యాది వివిధ గ్రహజన్యములగు ఉపద్రవములు శమించుట, అభిచారదోషములు నివృత్తములగుట మున్నగునవి గలుగును

సూచన : ఈ మంత్ర జపాంతమున హరిస్మరణము అవశ్యముగ చేయుచుండవలయును.

## శ్రీ రాజ్యశ్యామలా యంత్రము




ఈ రాజ్యశ్యామలా దేవి యొక్క మంత్రయంత్రములను సాధించి పెక్కండ్రు మహర్షులు పాండిత్యమును, జ్ఞానమును, యశస్సును గొప్ప సామర్థ్యమును బొందియున్నారు. ఈ రాజ్యశ్యామలా మంత్రయంత్రముల యొక్క ప్రభావము అద్భుతము ఈ యంత్రమును రాగి రేకుపై చెక్కించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించినగాని నీ యంత్రాధిష్ఠాత్రియై యున్న రాజ్యశ్యామలా దేవిని లెస్సగా

ధ్యానము జేసి, ప్రతినిత్యము ప్రాత స్సాయంసమయము లందు 'పత్రం పుష్పం ఫలం తోయం' అను న్యాయాను సారముగ పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ మున్నగువానిని సమర్పించి నమస్కరించిన యెడల వశీకరణ, సామర్ధ్యము - భోగభాగ్యములు, విజయము, ఐశ్వర్యము మున్నగునవి గలుగును

ఇంతియేగాక, నీ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ పంచపూజలు జేసి, మూలమంత్రమును యధాశక్తిని జపము చేసిన యెడల సర్వత్ర లాభము, ఆరోగ్య శత్రుజయములు, సంఘగౌరవము, ధనధాన్యభోగభాగ్యైశ్వర్య ప్రాప్తి మున్నగునవి గలుగును.


మరియు నీ యంత్రమునకు యధావిధిగ ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస - కళా న్యాసాదులు నిత్య పూజా జపములు చేసి 'ఓం హ్రీం క్లీం మాతంగ్యై ఫట్ స్వాహా' అను మంత్రముతో షోడశోపచార సపర్యలు జేసి, పిమ్మట మూలమంత్రమును జపము చేసిన యెడల రాజ్యప్రాప్తి, వశ్యశక్తి, రాజవశ్యాదులు, అష్టైశ్వర్యములు, సంఘగౌరవము, సంఘవశీకరణాకర్షణాదిశక్తి సామర్ధ్యములు, ఐశ్వర్య సంతోషములు మున్నగునవి గలుగును.

ఈ రాజ్యశ్యామలా మంత్రయంత్ర ప్రభావముచే ఎట్టి కఠినతర కార్యమునైనను సులభముగా సాధించవచ్చును, వశ్యసామర్ధ్యమును రాజ్య ప్రాప్తిని, ఐశ్వర్యమును ప్రసాదించుటలో నీ యంత్రము అత్యుత్తమమైనది.

## శ్రీ కామాక్షి యంత్రము

ఈ కామాక్షి యంత్రము ఐశ్వర్యమును, వశీకరణ సామర్ధ్యమును ప్రసాదించుటలో అగ్రగణ్యమైనది, మనోభీష్ట సిద్ధులను నెరవేర్చుటలో నీయంత్రముతో సమానమగు యంత్రము వేరొండు కానరాదు ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని; యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము ప్రాతస్సాయం సంధ్యా సమయములందు శ్రద్ధాభక్తులతో "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారము నీయంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ కామాక్షి దేవికి పత్రము, పుష్పము, ఫలము ఉదకము కుంకుమ మున్నగువానిని సమర్పించి నమస్కరించి, ధ్యానము చేయునెడల సమస్త కోరికలు నెరవేరును. ధన ప్రాప్తి కలుగును.


మరియు నీ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి, కామాక్షి మూల మంత్రమును యధాశక్తిని జపము చేయునెడల ఋణవిముక్తి గౌరవము, వశీకరణ సామర్ధ్యము, ధన కనక వస్తువాహనాది ప్రాప్తి కలుగును.



ఇంతియేగాక నీ కామాక్షి యంత్రమునకు యధా శాస్త్రీయముగ ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులు జేసి, ఆవరణ సపర్యలు గావించి "ఓం శ్రీం హ్రీం క్లీం క్లీం ఐం క్లీం సౌః హ్రీం శ్రీం కామాక్షి కామదాయిని సకలజన వశంకరి సకల ఐశ్వర్య ప్రదే శ్రీం హ్రీం సౌః క్లీం ఐం హ్రీం శ్రీం ఓం హ్రీం హుంఫట్ స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యలు జేసి మూలమంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న యెడల సమస్త ఐశ్వర్యములు, సుఖసౌఖ్యములు, భోగభాగ్యములు, యశస్సు, వశీకరణశక్తి, సర్వజన ప్రీతి గలుగును.

## ౧ శ్రీ మహాకాళీ యంత్రము

ఈ మహాకాళీ యంత్రము యొక్క మహిమ వర్ణనాతీతము. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రా ధిష్ఠాత్రియై యున్న శ్రీ మహాకాళికా దేవిని ప్రతినిత్యము, "పత్రం పుష్పం, ఫలం తోయం"



అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యధాశక్తిగ సమర్పించి, నమస్క రించుచు ధ్యానము చేయుచున్న యెడల సకలారిష్టములు, గ్రహబాధలు తొలగి వివిధ సుఖములు సంప్రాప్తించును. ఈ యంత్ర ప్రభావముచే సమస్తగ్రహ దోషములు, కర్మదోషములు, దారిద్ర్యము మున్నుగు బాధలు తొలగి ఐశ్వర్యములు సంప్రాప్తించును.

మరియు ఈ యంత్రమునకు యధాశాస్త్రముగ ప్రతినిత్యము పంచపూజలు చేసి, మూలమంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న యెడల సకలారిష్టములు, దీర్ఘవ్యాధులు, భూతప్రేత పిశాచాది గ్రహబాధలు, అనారోగ్యములు మున్నగునవి తొలగి సౌఖ్యా రోగ్య జయలాభోత్సాహములు గలుగును.

ఇంతియేగాక నీయంత్రమునకు యధాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ - జప పూజాదులొనర్చి "ఓం క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హ్రూః హ్రూం దక్షిణే కాళికే క్రీం క్రీం

క్రీం హ్రీం హ్రీం హూం హూం స్వాహా'' అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యలనుజేసి, యధాశక్తిగా మూలమంత్రమును జపము చేసిన యెడల సర్వత్ర జయము, శతృహాని, శతృవిజయము, సర్వకార్యసిద్ధి - ఐశ్వర్యసుఖభోగములు, అణిమాద్యష్ట సిద్ధులు సంప్రాప్తించును. చైతన్యశక్తిని ప్రసాదించుటలో నీయంత్రమగ్రగణ్యమైనది పూర్వము బ్రహ్మ, ఇంద్రుడు మున్నగువారలు ఈ యంత్రసపర్యలు చేసి, ఈ మహాకాళికా మంత్రమును ఉపాసించిగొప్పశక్తివంతులైరి. ఐశ్వర్యవిజయ ఆరోగ్యములను ప్రసాదించుటలో నీయంత్రము అనన్యమైన సామర్థ్యము గలది.

## ౧ శ్రీ మహాకాళి పంచపూజలు

ఓం లం పృధినీతత్వాత్మికాయై గంధతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై గంధం సమర్పయామి నమః

ఓం హం ఆకాశతత్వాత్మికాయై శబ్దతన్మాత్రప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మికాయై స్పర్శతన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై ధూపమాఘ్రాపయామి నమః

ఓం రం వహ్నితత్వాత్మికాయై తైజసతన్మాత్రప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మికాయై అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై నైవేద్యం సమర్పయామి నమః

ఓం సం సర్వతత్వాత్మికాయై సర్వతన్మాత్ర ప్రకృత్యా నందాత్మికాయై శ్రీ మహాకాళికా పరమేశ్వర్యై సర్వోపచార పూజాం సమర్పయామి నమః

## శ్రీ మహాకాళీ మంత్ర జపవిధానము

ఆచమ్య, ప్రాణాయమ్య, దేశకాలై సంకీర్త్య శ్రీమాన్ అముకగోత్రః అముక నామధేయోహం మమాత్మనః సకుటుంబస్య శ్రీ మహాకాళీ పరమేశ్వరీ ప్రసన్నతాప్రాప్తి పూర్వక శ్రీ మహాకాళీ పరమేశ్వరీ ప్రసాదసిద్ధ్యర్థం, మమ మనోవాంఛాఫల సిద్ధ్యర్థం శ్రీ మహాకాళీ పరమేశ్వరీ మహా మంత్ర జప కరిష్యే ।

## ఋష్యాదిన్యాసము

అస్య శ్రీ మహాకాళీపరమేశ్వరీ మహామంత్రస్య ।

మహాభైరవ ఋషయే నమశ్శిరసి,

ఉష్ణిక్ ఛందసే నమోముఖే ॥

శ్రీ మహాకాళీ పరమేశ్వరీ దేవతాయైనమో హృది క్రీం బీజాయనమో నాభౌ

హ్రీం శక్తయే నమో గుహ్యే ।

క్లీం కీలకాయనమః పాదయోః ।

శ్రీ మహాకాళీపరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే శ్రీ మహాకాళీ మహామంత్ర జపే వినియోగాయ నమస్సర్వాంగే ॥

**కరన్యాసము**

ఓం క్రాం అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం క్రీం తర్జనీభ్యాం నమః
ఓం క్రూం మధ్యమాభ్యాం నమః ।
ఓం క్రైం అనామికాభ్యాం నమః ।
ఓం క్రౌం కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం క్రః కరతలకర పృష్ఠాభ్యాం నమః ।

**హృదయన్యాసము**

ఓం క్రాం హృదయాయ నమః ।
ఓం క్రీం శిరసేస్వాహా
ఓం క్రూం శిఖాయైవషట్ ।
ఓం క్రైం కవచాయహుం ।
ఓం క్రౌం నేత్రత్రయాయ వౌషట్ ।
ఓం క్రః అస్త్రాయ ఫట్ ।

## దిగ్బంధనము

ఓం భూర్భువ స్సువరోమితి దిగ్బంధః

## ధ్యానము

శ్లో॥ సద్యశ్ఛిన్న శిరఃకృపాణమభయం హస్తైర్వరంబిభ్రతీం
ఘోరాస్యాం శిరసాస్రజాసురుచిరామున్ముక్తకేశావళీం
సృక్కాసృక్ప్రవహాం స్మశాననిలయాం శృత్యోశ్శవాలకృతీం
శ్యామాంగాంకృతమేఖలాం శవకరైఃదేవీంభజే కాళికాం ।

## అధకాళీ తంత్రోక్త ధ్యానమ్

శ్లో॥ శివారూఢాం మహాభీమాం ఘోరదంష్ట్రాం హసన్ముఖీం ।
చతుర్భుజాం ఖడ్గముండవరాభయకరాం శివాం ॥
ముండమాలాధరాం దేవీం లలజ్జిహ్వాం దిగంబరాం
ఏవం సం చింతయేత్కాళీం శ్మశానాలయవాసినీం ।
అన్యచ్ఛ ।

శ్లో॥ కరాళవదనాం ఘోరాం ముక్తకేశీం చతుర్భుజాం ।
కాళికాం దక్షిణాం దివ్యాం ముండ మాలావిభూషితాం ॥

సద్యశ్ఛిన్నశిరః ఖడ్గవామోర్ధ్వాధః కరాంబుజాం ।
అభయం వరదం చైవ దక్షిణాధోర్ధ్వ పాణికాం ॥
మహామేఘ ప్రభాం శ్యామాం తదాచైవ దిగంబరాం ।
కంఠావ సక్తముండాలి గల ద్రుధిరచర్చితాం ।
కర్ణావతంసకానీత శవయుగ్మ భయానకాం ॥
ఘోరదంష్ట్రాం కరాళా స్యాంపీనోన్నతపయోధరాం ।
శవానాం కరసంఘాతైః కృతకాంచీంహసన్ముఖీం ॥
సృక్కద్వయగల ద్రక్తధారా విస్ఫురితాననాం ।
ఘోరరూపాం మహారౌద్రీం శ్మశానాలయవాసినీం ।
దంతురాందక్షిణవ్యాప్తి ముక్తలంబకచోచ్ఛయాం ।
శవరూప మహాదేవ హృదయోపరి సంస్థితాం ।
శివాభిర్ఘోరరూపాభిశ్చ తుర్దిక్షు సమన్వితాం ।
మహాకాలేనసారోర్ధ్వమునిష్ట రతాతురాం ॥
సుఖప్రసన్నవదనాం స్మేరాననసరోరూహాం ।
ఏవం సం చింతయేద్దేవీం శ్మశానాలయ వాసినీం ।
ఇతి ధ్యాతా లమిత్యాది మానసోపచారైః సంపూజయేత్ ।

## మూల మంత్రము


ఓం క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హూం హూం దక్షిణే కాళికే క్రీం క్రీం క్రీం హ్రీం హ్రీం హూం హూం స్వాహా ॥

## మంత్రసిద్ధి క్రమము

శ్లో॥ ఏవం ధ్యాత్వా జపేల్లక్షం జుహుయాత్తద్దశాంశతః ।
ప్రసూనైః కరవీరోత్థైః పూజాయంత్రమథోచ్యతే ॥
ఏవమారాధితా కాళీసిద్ధాభవతి మంత్రిణాం ॥

తా॥ శ్రీ మహాకాళికా మహామంత్రము సుభక్తి శ్రద్ధలతో లక్ష పర్యాయములు జపము చేయవలెను. తరువాత కరవీర పుష్పములతో పదివేల పర్యాయములు తాంత్రిక హోమ విధానక్రమము ననుసరించి హోమమును చేయవలయును. అటుపైన పురశ్చరణ నియమములననుసరించి హోమదశాంశము తర్పణమును, తర్పణ దశాంశము మార్జనమును, భూతతృప్తిని జేయవలయును. పురశ్చరణజేసే దినములలో ప్రతినిత్యము త్రికాలములయందును యథాశాస్త్రముగా పై మహాకాళికా యంత్రమునకు ఆవరణార్చనాదికములతో సమగ్రసపర్యను జేయుచుండవలయును ఈ విధముగా జేసినచో సులభముగా ఈ మహాకాళీ మహా మంత్రము సిద్ధించును.

## ౨ శ్రీ మహాకాళీ యంత్రము



ఈ మహాకాళీ యంత్రముయొక్క ప్రభావము అమోఘమైనది. ఈ కాళీ మంత్ర యంత్రములనుపాసించి శివుడు మున్నగువారలు బ్రహ్మహత్యాదిదోషములను బోగొట్టుకొనిరి.


ఈ మహాకాళీ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, యంత్రాధిష్ఠాత్రిమైయున్న శ్రీ మహాకాళికా దేవిని ప్రతినిత్యము, "పత్రం పుష్పం తోయం ఫలం" అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కంకుమ మున్నగువానిని యధాశక్తిగ సమర్పించి, నమస్కరించుచు ధ్యానము చేయుచున్న యెడల క్రూర గ్రహబాధలు, సకలారిష్టములు, కర్మదోషము, దారిద్ర్యము మున్నగునవి తొలగి సమస్తములగు శుభములు సంప్రాప్తించును

మరియు, ఈ యంత్రమును యధాశాస్త్రీయముగ పంచపూజలు జేయుచు మూల మంత్రమును యధాశక్తి జపము చేసిన యెడల భూత ప్రేత పిశాచాది బాధలు,

దీర్ఘ అనారోగ్యములు, సకల గ్రహదోషములు, సమస్తారిష్టములు తొలగి సుఖసౌఖ్య భోగభాగ్య ఐశ్వర్యములు ఉత్సాహము సంప్రాప్తించును

ఇంతియేగాక నీయంత్రమును యధాశాస్త్రీయముగ జీవన్యాస, ప్రాణన్యాస, కళాన్యా సాదులను చేసి, ప్రాణస్థాపన మొనర్చి ఆవరణ సపర్యను గావించి "ఓం క్రీం హూం హ్రీం మహాకాళికే క్రీం క్రీం హ్రూం హ్రూం హ్రీం హ్రీం హ్రీం కామదాత్ర్యై హ్రీం హూఫట్ స్వాహా" అను మన్త్రముతో షోడశోపచారపూజలను చేసి, యధాశక్తిగ నీ మూలమంత్రమును జపము చేసిన యెడల సర్వకార్యసిద్ధి, శత్రుహాని, శత్రువిజయము, ఐశ్వర్య సుఖభోగములు, అణి మాద్యష్టసిద్ధులు సంప్రాప్తించును మఱియు ఈ మంత్ర యంత్ర ప్రభావముచే వశ్యాది అష్టకర్మలలో నేకర్మనైనను అతిసునాయాసముగ సాధించవచ్చును. ఈ యంత్రము యెట్టి గురుతరమైన కార్యమునైనను ప్రసాదించుటలో అనన్యమైన సామర్థ్యము గలది

## శ్రీ బగళా ముఖీ యంత్రము



శ్లో ॥ అధ ప్రవక్ష్యేశత్రుణాం స్తంభినీంబగళా ముఖీం । సాధకానాం హితార్థాయస్తంభ నాయచవైరిణాం ॥

తంత్రాంతరే ః శ్లో॥ బ్రహ్మాస్త్రంచప్రవక్ష్యామి సంధ్యః ప్రత్యయకారణం । యస్యస్మరణ మాత్రేణ పవనోఽపిస్థిరాయతే.

ఈ బగళాముఖీదేవి శతృస్తంభనము చేయుటలో నగగ్రణ్యయైనది ఈ బగళాముఖీ యంత్రమంత్రములు శీఘ్రసిద్ధి ప్రదములు ఈ బగళాముఖీ దేవియొక్క మంత్రయంత్రములనే బ్రహ్మాస్త్రమని వ్యవహరించుదురు. ఇట్టి బ్రహ్మాస్త్రమంత్ర యంత్రములను సిద్ధిని బొందిన సాధకుడు ఈ బ్రహ్మ స్త్ర మంత్రయంత్రములను స్మరించిన మాత్రముననే వాయువుగూడ స్తంభనమగును. అనగా మనుష్యాదులను స్తంభింపజేయుట మిక్కిలి సులభమనివేరుగ వ్రాయనక్కరలేదు. ।

ఈ బగళాముఖీ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితము నేపటముగా కట్టించిగాని యంత్రాధిష్ఠాత్రియై యున్న బ్రహ్మ స్త్ర స్వరూపిణియైన శ్రీ బగళాముఖీ దేవిని ప్రతినిత్యము ప్రాతఃకాలమునందు లెస్సగా ధ్యానము చేయుచు "పత్రం పుష్పం ఫలం, తోయం" అను న్యాయానుసారముగ, పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కంకుమ మున్నగువానిని యధాశక్తిగ నమర్పించి నమస్కరించుచున్న యెడల శతృష్ఠంభనము, శతృవిజయము, శతృవశీకరణము, వ్యవహార విజయము మున్నగునవి సులభముగ గలుగును।


మరియు నీ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు ప్రతినిత్యము చేయుచు, మూలమంత్ర జపము చేయుచున్న యెడల బలవద్విరోధులతో జయము, ప్రబల శతృజనవశ్యము బహుక్లిష్టతరములుగనున్న వ్యవహారముల యందు జయముగలుగును.

ఇంతియేగాక నీయంత్రమునకు యధాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠ - జీవన్యాస-కళాన్యాసాదులు జేసి ఓం హ్రీం బగళాముఖి సర్వదుష్టానాం వాచం ముఖం పదం స్తంభయ జిహ్వాంకీలయ బుద్ధింవినాశయ హ్రీం ఓం స్వాహా అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యలు గావించును మూలమంత్రమును యధాశక్తిని జపము చేయుచున్న యెడల శతృపరాభవము, రాజస్తంభన, దేవతాస్తంభనములు సర్వజనశతృజన వశీకరణ సామర్ధ్యము, శత్రువులయొక్క వాక్చక్షు, శ్రోత్ర జిహ్వా ఘ్రాణములకు స్తంభనము శతృబుద్ధివినాశనము, శతృవుల యొక్క గతిమతి జిహ్వాదులకు స్తంభనము శతృనాశనము మున్నగునవి సులభముగా గలుగుచుండును

శ్లో॥ అమన ద్రావణం రామో వాతాపిం కుంభసంభవః ॥

పూర్వము ఈ బ్రహ్మాస్త్ర మంత్రయంతాదుల ఉపాసనచే శ్రీరామచంద్రమూర్తి రావణాసురుని సంహరించెను. అగస్త్య మునీంద్రులు వాతాపియను రాక్షసుని సంహరించి వున్నాడు. కనుక, ఈ యంత్రము శతృసంహారమునకు అత్యంత ప్రాముఖ్యమైనదని తంత్ర గ్రంథములు చాటుచున్నవి.

## శ్రీ భద్రకాళీ యంత్రము



ఈ భద్రకాళీ మహాయంత్రము అత్యద్భుతమైన మహిమ గలది ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము, యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ భద్రకాళి దేవికి "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిగ పత్రము, పుష్పము' ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కరించుచు ధ్యానము చేయుచున్న


యెడల సమస్త కోరికలు నెరవేరుటయే గాక, భూత ప్రేత పిశాచాది బాధలు తొలగును. మరియు శతృవిజయము, వ్యవహార విజయము మున్నగునవి సంప్రాప్తించును.

మరియు, ఈ యంత్రమునకు యధావిధిగా పంచ పూజలు ప్రతి నిత్యము జేయుచు, మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములు, భయము, దీర్ఘ అనారోగ్యములు, కఠినతరమగు గ్రహబాధలు, బ్రహ్మ రాక్షసాదులవలన గలుగు పీడలు మున్నగునవి తొలగి ఆరోగ్య సౌఖ్య జయలాభములు గలుగును

ఇంతియేగాక నీయంత్రమునకు యధాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి ఓం హ్రౌం కాళి మహాభద్రకాళి ఆం హ్రీం క్రోం కిలికిలే ఫట్ స్వాహా' అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచూ మూలమంత్రము జపము చేయువారలకు జయము, సౌఖ్యము, బ్రహ్మరాక్షస పిశాచాది గ్రహబాధానివృత్తి, శతృహాని, శతృవిజయము, సర్వకార్యసిద్ధి మున్నగు ఫలములు కలుగును. పై ప్రకారము యధాశాస్త్రీయముగా నీ భద్రకాళీ మంత్రయంత్రాదులనుపాసించు వారిని, దర్శించిన మాత్రముననే సర్వోపద్రవములు భూత ప్రేత పిశాచాది బాధలు తొలగిపోవును. ఈ యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఈ యంత్రముపై భద్రకాళీ విగ్రహమును యధాశాస్త్రముగా పెట్టి ప్రతిష్ఠాపన చేసిన యెడల నచ్చోట ప్రదక్షిణము చేయువారలకు దీర్ఘరోగములు భూత ప్రేత, పిశాచ, బ్రహ్మరాక్షసాది బాధలు, అపస్మారము తొలగిపోవును.

## శ్రీ మహాసరస్వతీ యంత్రము

"చత్వారి వాక్పరిమితానిపదాని తాదీదుర్బ్రాహ్మణేయ మనీషిణాం, గుహాత్రీణి నిహితా నేం గయంతి తురీయం వాచోమనుష్యావదన్తి' అను ఋగ్వేద ప్రమాణము చొప్పున పరాపశ్యన్తి మధ్యమా - వైఖరీ రూపమును బొందిన శ్రీమహా సరస్వతీదేవి "చింతామణి జ్ఞాననీల ఘటకిణ్యంత రిక్షతః మహత్పూర్వాశ్చ సప్తైవసరస్వత్యః ప్రకీర్తితాః (మేరుతంత్రం) "అను న్యాయానుసారము 1. చింతామణి సరస్వతి 2. జ్ఞానసరస్వతి. 3 నీలసరస్వతి 4. ఘటసరస్వతి 5. కిణిసరస్వతి 6. అంతరిక్షసరస్వతి 7. మహాసరస్వతి అను రూపములను బొందియున్నది. ఈ సరస్వతీ యంత్రము విద్యలను, ఐశ్వర్యములను ప్రసాదించుటలో అత్యుత్తమైనదని వేరుగ వ్రాయనక్కరలేదు. ఈ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని । ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్టాత్రియైన శ్రీ సరస్వతీదేవికి "పత్రం పుష్పం ఫలంతోయం॥ అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగువానిని




యధాశక్తిగ సమర్పించి నమస్కారము చేయుచు ధ్యానము చేయుచున్న యెడల మేధాశక్తి, బుద్ధికుశలత, సూక్ష్మగ్రాహకత్వము, విద్యాభివృద్ధి, పరీక్షలయందు విజయము మున్నగునవి గల్గును సమస్త కోరికలు సిద్ధించును

ఇంతియగాక ప్రతినిత్యము ప్రాతఃకాలము నందు పంచపూజలు చేసి మూల మంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న యెడల ధీశక్తి, ఇంద్రియ పటుత్వము, మేధాశక్తి, జ్ఞానవృద్ధి, ఆరోగ్యము మున్నగునవి కలుగును.

మరియు యధాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠ జీవన్యాస, కళాన్యాసాదులొనర్చి "ఓం హ్రీం హ్రైం హ్రీం ఓం సరస్వత్యైస్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచు మూలమంత్రమును యధాశక్తిని జపించుచున్న యెడల విద్యావంతులు, జ్ఞానవంతులు నగుచు బ్రహ్మవర్చస్కులు, ఓజోవంతులు, తోజోవంతులై ప్రకాశించుచుందురు.

# ౨ శ్రీ సరస్వతీ యంత్రము



"ఓం హ్రీం హ్రైం హ్రీం ఓం ఐం ధీం క్లీం సౌః సరస్వత్యై స్వాహా"


ఈ సరస్వతీ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, లేదా ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ సరస్వతీ దేవిని "పత్రం పుష్పం ఫలం తోయం" అను విధానమున పత్రము, పుష్పము, ఫలము, జలము, కుంకుమ మున్నగువానిని యథాశక్తిగ సమర్పించి, నమస్కారము జేయుచు, మూలమంత్రమును జపించుచున్న యెడల మేధాశక్తి, సూక్ష్మగ్రాహకత్వము, వక్తృత్వము, బుద్ధి కౌశల్యము, విద్యాభివృద్ధి, పరీక్షలయందు విజయము మున్నగునవి గలుగుచు సమస్త కోరికలు నెరవేరును

ఇంతియగాక ప్రతినిత్యము ఉదయాస్తమయముల యందు యథావిధిగా పూజలు చేసి మూలమంత్రమును యథాశక్తిగ జపము చేయుచున్న యెడల ధీశక్తి - మేధావృద్ధి, ఇంద్రియ పటుత్వము, తేజస్సు, బలము, ఆరోగ్యము, జ్ఞానవృద్ధి రస

భావ భాసురమగు వాక్పటుత్వ వాచాలత్వములు, విమర్శన జ్ఞానము, పరీక్షలయందు విజయము విద్యాప్రాప్తి, సమయస్ఫూర్తి మున్నగునవి లభించును

మరియు యథాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదులొనర్చి మూల మంత్రముతో షోడశోపచార పూజలు జేయువారు విద్యావంతులు, మేధావంతులు, జ్ఞానవంతులు యగుచు బ్రహ్మవర్చస్కులై ప్రకాశించుచుందురు మరియు యీ యంత్రమును పూజించుట వలన విద్యా ప్రాప్తి, మేధావృద్ధి, సమయస్ఫూర్తి, ధారణా శక్తి, గద్యపద్యరచనాచాతుర్యము, వాక్శుద్ధి, వక్తృత్వము మున్నగునవి సులభముగా సంప్రాప్తమగును.

## శ్రీ లక్ష్మీ గణేశమహాయంత్రము




మూలమంత్రము : "ఓం శ్రీం హ్రీం క్లీం గ్లౌ గం గణపతయే వరవరద సర్వజనం మే వశ మానయ స్వాహా"

"ఓం సర్వవిఘ్నైర్న బాధతే" అనుశృతి ప్రకారము ఈ యంత్రమును, రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే వటముగా కట్టించిగాని, ఈ యత్రాధిష్ఠానమైయున్న శ్రీ లక్ష్మీగణేశునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము మున్నగువానిని యధాశక్తిగ సమర్పించి, నమస్కరించి మూలమంత్రమును జపించుచున్న యెడల సకల విఘ్నములు తొలగుచు వివిధ కోరికలు నెరవేరును. ఇంతియగాక ప్రతినిత్యము ప్రాతఃకాలమందు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును జపించు వారు సర్వకార్య విజయమును విఘ్న నివృత్తిని, ఐశ్వర్య వృద్ధిని, సంతతిని, గౌరవమును బడయుచుందురు.

మరియు యధాశాస్త్రముగ ప్రాణప్రతిష్ఠాదు లొనర్చిపై మూలమంత్రమును షోడశోపచార పూజలు చేయువారు వివిధములగు ఐశ్వర్య సుఖభోగములను, సర్వజన ప్రియత్వమును, సభాజయమును సర్వోపద్రవ నివృత్తిని, ఆరోగ్యమును శత్రువిజయమును బొందుదురు.

## శ్రీ సుబ్రహ్మణ్య యంత్రము



ఈ సుబ్రహ్మణ్యయంత్రము సర్వవిధములగు వంధ్యాదోషములను పోగొట్టుటలో నత్యుత్తమమైనది. మరియు నీయంత్ర ప్రభావముచే యెట్టి కఠినతరమైన కార్యము నైనను సులభముగా సాధించవచ్చును.

ఈ యంత్రమును ఒక రాగిరేకుపై వేయించి గాని ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని ఈ యంత్రాధిష్ఠానమైయున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ప్రతి నిత్యము ప్రాతఃకాలము నందు మనంబున ధ్యానించుచు "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రానుసారము పత్రం, పుష్పం, ఫలం, ఉదకము, కుంకుమ మున్నగు వానిని సమర్పించి నమస్కరించుచున్న యెడల స్త్రీ పురుషులకు గల సంతాన సంబంధమగు దోషములు నివృత్తియై సంతానమును బడయుదురు.


మరియు నీ యంత్రమునకు యధావిధిగా పంచపూజలను చేయుచూ మూల మంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న ఎడల సమస్తమగు వ్యాధులు, సంతానదోషములు నశించుటయేగాక సమస్త కార్యములు సులభముగ సిద్ధించును.

ఇంతియగాక నీయంత్రమునకు జీవన్యాస ప్రాణన్యాస కళాన్యాసాదులను విధి విహితముగ జరిపి, ప్రాణ ప్రతిష్ఠను జేసి, "ఓం సాంశరవణభవ" అను మూలమంత్రముతో షోడశోపచారపూజలు చేసి, పిమ్మట మూలమంత్రమును యధాశాస్త్రీయముగ జపము చేసిన యెడల సమస్త కోరికలు సిద్ధించును. సంతానదోషములు నశించి దీర్ఘాయుష్మంతమగు సంతానము గలుగును అసాధ్యవ్యాధులు, దీర్ఘ వ్యాధులు నశించి ఆరోగ్యము సంప్రాప్తించును

ఈ యంత్రమును సుబ్రహ్మణ్య విగ్రహముల దిగువను యధాశాస్త్రముగ ప్రతిష్ఠ జేసిన యెడల సమస్త శుభములు, అభివృద్ధి సంతానభోగభాగ్యాది వృద్ధియు గలుగును.

## శ్రీ వీరభద్ర యంత్రము


ఈ వీరభద్రయంత్రము శీఘ్రసిద్ధి ప్రదమైనది. దీనిని పెక్కండ్రు పూజించి గొప్ప ఉపద్రవముల నుండి విముక్తులై యున్నారు ఈ యంత్రమును రాగి రేకుపై వేయించి గాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతిదినము పూజించి మూలమంత్రమును జపము చేయువారు శ్రీ వీరభద్రుని అనుగ్రహము వలన సమస్త కోరికలను బడయుచుందురు. మరియు శత్రుబాధల నుండి విముక్తులగుదురు. ఈ యంత్రమునకు యధాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి 40000 జపమును తద్దశాంశమును హోమమును తర్పణ మార్జనాదికములను చేసి ఆ జపాదులును యంత్రమునకు ధారాదత్తము చేసి ధరించిన యెడల వివిధోపద్రవములు నివృత్తి అగును. అత్యన్తక్లిష్టదశలోనున్నవారు, ప్రబల శత్రువృద్ధి శత్రుభయములు కలవారు



క్లిష్టతరమగు వ్యాజ్యములు గలవారు ఈ యంత్రమును ధరించిన సర్వత్రసుఖము, శత్రు విజయము, వ్యవహార విజయము మున్నగు వానిని సులభముగ బడయుదురు.

ఈ యంత్రమునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అన్నట్లు యధాశక్తిని పత్రము, పుష్పము, ఉదకము, గంధము, తాంబూలము మున్నగువానిని సమర్పించి నమస్కారము చేసి ప్రతినిత్యము ప్రార్థించుచున్న యెడల శత్రు విజయము, మనశ్శాంతి కలుగును మరియు ఈ యంత్రమునకు యధావిధిగ పంచపూజలు చేసి ప్రతినిత్యము మూలమంత్రమును జపము చేయువారలకు వాంఛాసిద్ధి, శత్రువిజయము, కార్యసిద్ధి, రాజపూజ్యత మున్నగునవి కలుగును. ఇంతియగాక ప్రతినిత్యము యధాశాస్త్రముగ, షోడశోపచార పూజలను చేయచూ 'ఓం హ్రాం హ్రీం హ్రౌం ఘోరాయ ఘోరతరాయ మహారౌద్రాయ వీరభద్రాయ జ్వాలామాలినే సర్వ దుష్టోపసంహర్త్రే హుం ఫట్ స్వాహా" అను మూలమంత్రమును జపము చేయుచుండిన అతిక్లిష్టమైన శత్రువులను సులభముగ జయించుట మనోవాంఛాసిద్ధి భూత ప్రేత పిశాచాది గ్రహ బాధలు తొలగుట, గౌరవము, యశోవృద్ధి కలుగును.


# శ్రీ ఆంజనేయ యంత్రము



ఈ ఆంజనేయ యంత్రము అత్యద్భుతమైన మహిమగలది. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము యంత్రాధిష్ఠానమై వున్న శ్రీ ఆంజనేయస్వామికి "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిగ పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, గంధము, గంగ సింధూరమువున్నగునవి యధాశక్తిగ సమర్పించి నమస్కరించి ధ్యానము చేసినయెడల సమస్త కోరికలు నెరవేరును. భూతప్రేత పిశాచాది బాధలు తొలగును శతృవిజయము, వ్యవహార విజయము మున్నగునవి సంప్రాప్తించును మరియు ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యధాశక్తిని జపము చేసిన యెడల వివిధములగు కష్టములు, దీర్ఘ అనారోగ్యములు, శతృభయము, బ్రహ్మ రాక్షసాది కఠినశత్రు గ్రహబాధలు మున్నగునవి తొలగి సుఖ ఆరోగ్యజయములను బడయుదురు

ఇంతియేగాక ఈ యంత్రమునకు యధాశాస్త్రముగా ప్రాణప్రతిష్ఠాదులొనర్చి "హ్రౌం హ్స్ఫ్రేం ఖ్ఫ్రేం హ్స్రౌం హ్స్ఖ్ఫ్రేం హ్సౌం హనుమతే నమః" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచు మంత్ర జపమును చేయు వారలకు సర్వకార్యసిద్ధి సౌఖ్యము, జయము, పిశాచ బ్రహ్మ రాక్షసాది బాధానివృత్తి, శతృహాని, శుత్రువిజయము మున్నగునవి అద్భుతముగా శీఘ్రకాలములో తప్పక కలుగును పై ప్రకారము యధాశాస్త్రముగా యీ ఆంజనేయ మంత్ర యంత్రాదుల నుపాసించువారిని దర్శించిన మాత్రమున భూత ప్రేత పిశాచాది బాధలు, ఉపద్రవములు మున్నగునవి తొలగిపోవును. మిక్కిలి ఆశ్చర్యముగా నుండును. ఈ ఆంజనేయ యంత్రమును రాగిరేకుపై చెక్కించి ఆ యంత్రముపైన ఆంజనేయ విగ్రహమును యధాశాస్త్రముగా పెట్టి ప్రతిష్ఠాపన చేసిన యెడల నచ్చోట ప్రదక్షిణము చేయువారలకు సమస్త రోగములు, దీర్ఘరోగములు, భూత ప్రేత పిశాచ బ్రహ్మ రాక్షసాది బాధలు తొలగిపోవును.

## శ్రీ స్వప్నాంజనేయ యంత్రము



ఈ శ్రీ స్వప్నాంజనేయ యంత్ర మంత్రముల నుపాసించిన యెడల దూరదృష్టి భూత భవిష్యద్వర్తమానముల యందలి సమస్త శుభాశుభములు స్పష్టముగ తెలియగలవు. ఈ స్వప్నాంజనేయ విద్య అతీతానాగత వర్తమానములను తెలియజేయుటలో అగ్రగణ్యమైనది.


ఈ స్వప్నాంజనేయ యంత్రమును ఒక రాగిరేకుపై చెక్కించి, శిల్పిహత శస్త్రఘాత తపనాది దోషనివారణమునకై యంత్రశోధనమును పంచగవ్య, పంచామృత కుశోదకములచే అభిషేచన మార్జనములను యథాశాస్త్రీయముగ జేసి "యంత్ర రాజాయవిద్మహే "వర ప్రదాయ ధీమహి తన్నోయంత్రః ప్రచోదయాత్ ॥" అనుయంత్ర గాయత్రీ మంత్రమును 108 పర్యాయములు యంత్రమును స్పృశించుచు అభిమంత్రించవలయును. పిమ్మట "ఓం హ్రీం దూరదృష్టి" సమాగతానాగతి వర్తమాన సర్వలోకవృత్తాన, విజ్ఞానం హనుమాన్ మమ దేహి దేహి స్వాహా" అను మూలమంత్రముచే యంత్రముపై హనుమంతుని ఆహ్వానముజేసి, సంజీవనీ మంత్రమును జపము చేసి జీవత్వమును కల్పించి, తర్వాత ప్రాణ ప్రతిష్ఠా జీవన్యాస కళాన్యాసాదులు యథా శాస్త్రీయముగ జేసి, యంత్రమునకు ఆవరణార్చనాదులతో షోడశోపచార సపర్యలను గావించి స్వప్నహనుమాన్ మహా మంత్రమును యథాశాస్త్రీయముగ ఉపాసించిన యెడల దూరదృష్టి దూరశ్రవణాది సామర్థ్యము, భూత భవిష్యద్వర్తమానముల యందలి వివిధవృత్తాన్త విజ్ఞానము, సమయస్ఫూర్తి, వాక్సిద్ధిమున్నగునవి సంప్రాప్తించును. ఈ స్వప్నాంజనేయయంత్ర మంత్రముల నుపాసించిన యెడల భూత భవిష్యద్వర్తమానముల యందుగలుగు వివిధ శుభాశుభములు చూచినట్లుగా జెప్ప గలుగుననుటలో అతిశయోక్తి ఎంత మాత్రమును గాన్పింపదు.

## శ్రీ మృత్యుంజయ యంత్రము

### మూలమంత్రము


"ఓం హౌం ఓం జూం సః భూర్భు వస్సువః త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం । ఉర్వారుకమివ బంధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ భూర్భువస్సువరోం జూం సఃహౌం ఓం"

శ్లో॥ మహామృత్యుంజయం యంత్రందురితా పన్నివారణం । యంప్రాప్య భార్గవశ్శం భోర్భృతాన్దైత్యాన జీవయత్ । అనుటచే ఈ మృత్యుంజయ యంత్రము వివిధములగు దురితములను; ఆపత్తులను తొలగించి ఆరోగ్యమును, ఆయుర్దాయములను గలుగ జేయును ఈ యంత్రమహిమచే భార్గవ మహాముని మృత్యుంజయ మంత్రమునుపాసించి మృత్యుంజయా నుగ్రహముబడసి చచ్చిపోయిన




రాక్షసులను కూడా అనేక పర్యాయములు బ్రతికింపజేసెను, కనుక ఈ మహామృత్యుంజయ యంత్రమును రాగి రేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ప్రాతఃకాలమందు ఈ యంత్రాధిష్ఠానమై వున్న శ్రీ మృత్యుంజయ దేవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను విధిగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, మున్నగునవి సమర్పించి, మూలమంత్రమును 100 సార్లు జపించుచున్నచో సమస్తవ్యాధులు, కష్టములు, జన్మ, అష్టమ ద్వాదశ స్థానములలో సంచరించుచున్న శని గ్రహ దోషము మున్నగునవి తొలగిపోవును. ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును యధాశక్తిగ జపించిన యెడల దీర్ఘవ్యాధులు తొలగును అపమృత్యువును. జయించువాడగును ఈ యంత్రమునకు యధాశాస్త్రముగా ప్రాణప్రతిష్టాదు లొనర్చి మూల మంత్రముతో షోడశోపచార పూజలు జేయుచు మంత్రజపము చేయువారలు అపమృత్యువును జయించి దీర్ఘాయుర్దాయము గలవారగుదురు.

# శ్రీ దక్షిణామూర్తి యంత్రము




"దక్షిణామూర్తి" అనగా పరమశివుని అవతారములలో నొక అవతారవిశేషము ఈ దక్షిణామూర్తి యంత్రమును రాగిరేకుపై వేయించిగాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించి గాని ప్రతినిత్యము ప్రాతఃకాలమందు యంత్రాధిష్ఠానమైయున్న శ్రీ దక్షిణామూర్తి దేవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, పండు, ఉదకము మున్నగువానిని యధాశక్తిగా సమర్పించి, నమస్కరించి ధ్యానము చేసిన యెడల సమస్త కోరికలు నెరవేరును విద్యాప్రాప్తి, ఐశ్వర్యప్రాప్తి యశోగౌరవములు గలుగును మరియు ఈ యంత్రమునకు యధావిధిగా పంచ పూజలు చేసి, మూలమంత్రమును యధాశక్తిగ జపించిన యెడల వివిధములగు కష్టనష్టములు తొలగి ఐశ్వర్యవంతుడును, విద్యావంతుడును, గొప్పయశస్సు నార్జించువాడును, మేధావియునగును.

ఇంతియేగాక, ఈ యంత్రమునకు యధా శాస్త్రముగా ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి "ఓం నమోభగతే దక్షిణామూర్తయేమహ్యాం మేధాం ప్రయచ్ఛస్వాహా" అను


మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచు, మంత్రజపము చేయువారలు ఐశ్వర్యవంతులు విద్యావంతులునై ప్రకాశించుచుందురు. యంత్ర పూజవలన సులభముగ ఐశ్వర్య విద్యలను బొందవచ్చును

## మూలమంత్రము

"ఓం నమో భగవతే దక్షిణా మూర్తయే మహ్యాం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వాహా" గాయత్రీ తత్పురుషాయ విద్మహే, విద్యావాసాయ ధీమహి, తన్నో దక్షిణామూర్తి ప్రచోధయాత్।


ఈ మంత్రమును 108 పర్యాయములుజపించవలెను. ఈ మంత్రమును శ్రద్ధా తత్పరులై జపించువారికి ప్రజ్ఞా, మేధ, బుద్ధి, సర్వలోక జయము గురుత్వము ప్రాప్తించును

## ౧ హయగ్రీవ మహాయంత్రము



ఈ యంత్రమును రాగిరేకునందు చెక్కించి పీఠము నందమర్చి ప్రతిదినమును స్నానము చేసి గంధపుష్పాక్షత నివేదనముల షోడశోపచార పూజచేయుచు 1008 చొప్పున శ్రీ హయగ్రీవ మహామంత్రమును 108 చొప్పున గాయత్రీ మహామంత్రమును జపించుచు లక్ష జపము పూర్తి చేసిన వారు మంత్రసిద్ధి నొంది విద్యావేత్తలయిసంపత్తులను అనుభవించగలరు.


## శ్రీ లక్ష్మీనారాయణ యంత్రము



ఈ లక్ష్మీనారాయణ యంత్రము అత్యుత్తమమైనదియు ఆరోగ్యైశ్వర్య ప్రదమైనదియు, వివిధాపత్తులను తొలగించునదియునగును. ఈ లక్ష్మీనారాయణ యంత్రమును రాగిరేకుపై చేయించి గాని, ఈ యంత్ర కాగితమును పటముగా కట్టించిగాని ఈ యంత్రాధిష్ఠానమై యున్న శ్రీ లక్ష్మీనారాయణులకు "పత్రం, పుష్పం, ఫలం, తోయం" అనున్యాయానుసారముగ పత్రపుష్ప ఫల చందనోదకములను

యధాశక్తిగ సమర్పించి, నమస్కారము జేయుచు ధ్యానము చేయుచున్న యెడల దరిద్రులకు గూడ ఐశ్వర్యము సంప్రాప్తమగును ఇంతియగాక, ఈ మంత్రమునకు యధాశక్తిని పంచపూజలు చేసి మూల మంత్రమును యధాశక్తిని జపముచేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములతొలగి ధనాదాయము గలుగును ఋణవిముక్తి నొంది ఐశ్వర్యవంతులగుదురు. మరియు పలు విధములగు ఆపదలనుండి విముక్తులై సౌఖ్యారోగ్యైశ్వర్యవంతులగుదురు. ఇంతియుగాక యీ యంత్రమునకు యధాశాస్త్రీయముగా ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి 'ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీ నారాయణాయ నమః' అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయువారలకు దారిద్ర్యనిర్మూలనము, ధన కనక వస్తు వాహనాద్యన ఖండైశ్వర్య ప్రాప్తి, సర్వ కామ్య సాధనము, సౌఖ్యారోగ్య విజయములు మున్నగునవి సంప్రాప్తించును. ఈ యంత్రమును ప్రతి మానవుడు ముఖ్యముగా గృహమందుంచుకొని ప్రతినిత్యము పూజచేయుచున్న యెడల ఇహపర సౌఖ్యములను పొందువాడగును.

## శ్రీ కుబేర యంత్రము



ఈ కుబేర యంత్రమును రాగి రేకుపై చెక్కించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతిదినము పూజించి, మూలమంత్రమును జపము చేయువారు కుబేరుని అనుగ్రహమువలన గొప్ప ఐశ్వర్య వంతులగుదురు. దారిద్ర్యము నుండి విముక్తులగుదురు ఈ కుబేర యంత్రమునకు యధాశాస్త్రీయముగా ప్రాణప్రతిష్ఠాదు లొనర్చి 40000లు జపమును 4000 హోమమును, తిలలు ఆజ్యముతోను చేసి, పిమ్మట 1008 పర్యాయములు సంపాత్యాజ్య హోమమును చేసిన పిమ్మట ఆ యంత్రమును వ్యాపార స్థానములయందుగాని, ధనాగారముల యందు గాని పెట్టిన యెడల నచ్చట ధనవృద్ధి యగుటయేగాక అక్షయముగా ధనముండును. మరియు వ్యాపారాదుల యందు ఆకస్మికముగా అత్యధిక ధనాదిప్రాప్తులు కల్గును. ఈ యంత్ర సహాయముతో నిక్షిప్తాది ధనప్రాప్తిని గూడ పొందవచ్చును.

ఈ యంత్రమునకు "పత్రం పుష్పం తోయం" అన్నట్లు యధాశక్తిని పత్ర పుష్ప ఫల తాంబూలాదులను సమర్పించి నమస్కారముచేసి, ప్రతినిత్యము ప్రార్థించుచున్న యెడల ఋణ విముక్తి, ఆర్థికదుస్థితి, ధనహీనత, మనోవికలత్వము తొలగిపోవును. మరియు ధన సంపాదనమును, వృత్తిలేనివారికి వృత్తిని సమకూర్చును, ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి ప్రతినిత్యము మూలమంత్రమును జపము చేయువారలకు వాంఛాసిద్ధి, గౌరవము, రాజపూజ్యత ధనార్జనము, ఋణవిముక్తి ఆర్థిక సౌఖ్యము మున్నగునవి కలుగును. మరియు ప్రతినిత్యము షోడశోపచార పూజలు చేయుచు యధారీతిగా మూలమంత్రమును జపముచేయువారు కుబేరునితో సమానమైన ఐశ్వర్యవంతులగుదురు, ఇది అద్భుతమైన మహిమగలదని విశేషించి వ్రాయుట అతిశయోక్తి అగును

## శ్రీ దత్తాత్రేయ యంత్రము

దత్తాత్రేయుడనగా బ్రహ్మావిష్ణు శివాత్మకమైన మూర్తి త్రయ స్వరూపుడు గనుక నీదత్తాత్రేయ యంత్రము అత్యద్భుతమైన మహిమ గలదని వేరుగ వ్రాయనక్కరలేదు ఈ యంత్రమును పూజించి మన ప్రాచీనులు గొప్ప ఔన్నత్యస్థితిని బడసియున్నారు


ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్రకాగితమునే పటముగా కట్టించిగాని ప్రతినిత్యము యంత్రాధిష్ఠాతయైన శ్రీ దత్తాత్రేయ భగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అనురీతిని పత్రము, పుష్పం, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగువానిని యధాశక్తిగ సమర్పించి నమస్కరించుచు ధ్యానము చేసిన యెడల సమస్తకోరికలు నెరవేరు చుండును. ఐశ్వర్యము, వ్యవహార విజయము మున్నగునవి గలుగును.



మరియు యీ యంత్రమునకు యధావిధిగ ప్రతి నిత్యము ఉదయాస్తమయ ములందు పంచపూజలను చేయుచు మూల మంత్రమును జపము చేసిన యెడల వివిధ కష్టనష్టములు తొలగిశత్రునాశనము విజయము ఐశ్వర్యము గలుగును. సమస్త కోరికలు నెరవేరును.

ఇంతియగాక నీ యంత్రమునకు యధాశాస్త్రముగ జీవన్యాస ప్రాణన్యాస కలాన్యాస ప్రాణ ప్రతిష్ఠాదులొనర్చి ఆవరణ సపర్యను చేసి 'ఓం హ్రీం పరబ్రహ్మ పరమాత్మను హరిహర బ్రహ్మేంద్రాయ దత్తాత్రేయాయ స్వాహా'' అను మంత్రముతో షోడశోపచార సపర్యలు చేసి, మూలమంత్రమును యధాశాస్త్రీయముగ జపము చేయుచున్న యెడల ఎట్టి కఠిన తరమగు కార్యమునైనను సులభముగ సాధించు సామర్థ్యము ఏర్పడును. ఈ యంత్రపూజను చేయుచు మూలమంత్రమును జపముచేయువారికి వశీకరణాది అష్టకర్మలలో చెప్పబడిన తంత్రములు, యక్షిణీతంత్రము, ఘటికా పాదుకాది సిద్ధులు, అంజనాదిసిద్ధులు సులభముగా సిద్ధించును ఈ దత్తాత్రేయుని అనుగ్రహము లేనిదే యేతంత్రమును సులభముగా సిద్ధింపదు.

# శ్రీ ధన్వంతరీ యంత్రము




ఈ ధన్వంతరీ యంత్రము ఆరోగ్యమును ప్రసాదించుటలో అత్యుత్తమమైనది. ఈ ధన్వంతరీ యంత్రమును ఒక రాగిరేకుపై చెక్కించిగాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించి గాని ప్రతినిత్యము ఉదయాస్తమయము లందు యంత్రాధిష్ఠాతయై యున్న ధన్వంతరి భగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను శాస్త్రనుసారము భక్తిశ్రద్ధలతో పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, అక్షతలుమున్నగు వానిని నమర్పించి నమస్కరించుచున్న యెడల దీర్ఘవ్యాధులు, పలువిధములగు అనారోగ్యములు నశించి సుఖము గలుగును.

ఇంతియకాక ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి మూలమంత్రమును జపము చేయుచున్న యడల యెట్టి కఠినతరమైన వ్యాధులున్నను నశించును మరియు సుఖము మనోత్సాహముగలుగును.

మరియు నీ యంత్రమునకు ప్రాణన్యాసము, జీవన్యాసము, కలాన్యాసము మున్నగునవి చేసి, యథాశాస్త్రీయముగ ప్రాణ స్థాపనాదులొనర్చి "ఓం హ్రీం వం ధన్వంతరయే ఓం వాం ఓం వూం అమృత కలశహస్తాయ హ్రీం హ్రీం సర్వవ్యాధి నిర్మూలనాయ సకలజనవందితాయ హ్రీం హ్రీం సర్వవ్యాధి నిర్మూలనాయ సకలజనవందితాయ హ్రీం ఓం స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజను చేయుచు మూల మంత్రమును యథాశక్తిని జపము చేయుచున్న యెడల సమస్త వ్యాధులు, దీర్ఘవ్యాధులు, అసాధ్యవ్యాధులు నివృత్తియగును. ఈ యంత్రపూజా జపాదులు యెవరిపేరుతో చేసినవారికి అసాధ్యమైన వ్యాధులు గూడా తొలగిపోవును. దీనిని వైద్యులు చేయుట సర్వదా శ్రేయస్కరము.

## స్వర్ణాకర్షణ శ్రీ భైరవ యంత్రము




"భైరవుడు" అనగా పరమశివుని అవతారములలో నొక అవతారవిశేషము. ఈ భైరవ యంత్ర కాగితమును పటముగా కట్టించి ప్రతి నిత్యము ప్రాతః కాలమునదు యంత్రాధిష్ఠానమై

వున్న శ్రీ భైరవునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము మున్నగువానిని యధాశక్తి సమర్పించి నమస్కారము చేసి, ధ్యానము చేసిన యెడల సమస్త కోరికలు సిద్ధించును మరియు ఐశ్వర్య ప్రాప్తి, స్వర్ణాకర్షణము, స్వర్ణసిద్ధి, స్వసిద్ధి మున్నగునవి గలుగును ఇంతియగాక ఈ యంత్రమునకు యధావిధిగా పంచపూజలు చేసి, మంత్రమునకు యధాశక్తిగ జపము చేసిన యెడల పలు విధములగు నష్టకష్టములు దారిద్ర్యము తొలగి ఐశ్వర్యవంతుడగును

ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణస్థాపన జీవన్యాస-కలాన్యాసాదులొనర్చి "ఐం హ్రీం శ్రీం ఐం ఆపదుద్ధరణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయనమః శ్రీం హ్రీం ఐం" అను మూలమంత్రముతో షోడశోపచార పూజలు చేయుచు, ప్రతినిత్యము మూల మంత్రమును 1128 పర్యాయములు జపము చేయువారు మహాదైశ్వర్యవంతులై రససిద్ధి, స్వర్ణసిద్ధి, స్వర్ణాకర్షణము, మున్నగు వానిని బొందుదురు

ఈ యంత్రపూజ వలన సులభముగ సకలైశ్వర్యములను, స్వర్ణసిద్ధిని సులభముగ బొందవచ్చును.

## శ్రీ భవానీ యంత్రము



ఈ భవానీ యంత్రము అత్యద్భుతమైన మహిమగలది ఈ యంత్రమును శివాజీ మున్నగువారు పూజించి గొప్ప ఔన్నత్యస్థితిని బడసి యున్నారు. ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము యంత్రాధిష్ఠాత్రియై యున్న శ్రీ భవానీదేవికి "పత్రం పుష్పం ఫలంతోయం" అనురీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ మున్నగు వానిని యథాశక్తిగ సమర్పించి నమస్కరించుచు ధ్యానము చేయుచున్న యెడల సమస్త కోరికలు నెరవేరుచుండుటయే గాక శతృవిజయము, వ్యవహార విజయము, ఐశ్వర్యము మున్నగునవి సంప్రాప్తించును


మఱియు ఈ యంత్రమునకు యథావిధిగ ప్రతినిత్యము ఉదయాస్తమయములందు పంచ పూజలను జేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడల వివిధములగు కష్టనష్టములు భయము, శతృబాధలు, గ్రహబాధలు మున్నగునవి తొలగి శతృవిజయము, శతృవులు భయ కంపితులగుట వ్యవహారములతో విజయము, ఐశ్వర్యప్రాప్తి, శతృనాశనము మున్నగునవి గలుగును.

ఇంతియగాక నీ యంత్రమునకు యథాశాస్త్రముగ ప్రాణ ప్రతిష్ఠ, జీవన్యాస కలాన్యాస, ఆవరణార్చనము మున్నగు సపర్యలను చక్కగా జేసి "ఓం హ్రీం శ్రీం జగద్రక్షకాయై భవాన్యై శ్రీం హ్రీం క్లీం నమస్స్వాహా" అను మంత్రముతో షోడశోపచార సపర్యలు గావించుచు మూలమును యథాశాస్త్రీయముగ జపము చేయుచున్న యెడల శతృపరాభవము, సాధకుని జూచినంతనే శతృవులు భయకంపితులగుట, శతృవినాశనము, ఆత్మరక్షణము, సివిల్ క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములలో విజయము లభించుట, ఐశ్వర్యప్రాప్తి, రాజ్యప్రాప్తి, యశస్సు మనోవాంఛాసిద్ధి మున్నగునవి లభించును.

## శ్రీ ఉచ్ఛిష్ఠగణేశ యంత్రము

ఈ ఉచ్ఛిష్ఠ గణపతి యొక్క మంత్ర యంత్రములను సాధించి పెక్కండ్రు గొప్ప యశస్సును ధనమును బడసియున్నారు. ఈ యంత్ర ప్రభావమువలన యెట్టి ఘనతరకార్యమైనను సులభముగ జయింపవచ్చును. ఈ యంత్రమును చక్కగానొక రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాతయై యున్న ఉచ్ఛిష్ఠ గణపతిని లెస్సగా ధ్యానము చేసి, ప్రతినిత్యము ప్రాతస్సాయం సంధ్యా కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము, పుష్పము ఫలము ఉదకము మున్నగువారిని యథాశక్తిగ సమర్పించి, నమస్కారము చేయుచున్న యెడల కార్యసిద్ధి, వశీకరణ సామర్థ్యము, భోగభాగ్యములు, శతృవిజయము మున్నగునవి కలుగును.


ఇంతియగాక ఈ యంత్రమునకు యథాశాస్త్రీయముగ ప్రాణస్థాపన, పంచపూజలు చేయుచు మూలమంత్రమును యథాశక్తిగ జపము చేసిన యెడల సంఘ గౌరవము, ఆరోగ్యము, సుఖభోగములు, శత్రువిజయము, కార్యసాధన, సంఘవశీకరణ, గ్రామ వశీకరణాది సామర్థ్యములు గలుగును



మఱియు నీ యంత్రమునకు ప్రాణప్రతిష్ఠ జీవన్యాస కలాన్యాసాదులు, యధా శాస్త్రీయముగ ఆవరణార్చనముతో షోడశోపచారపూజ చేయుచు, "ఓం నమోభగవతే ఏకదంష్ట్రాయ హస్తిముఖాయ లంబోదరాయ ఉచ్ఛిష్ఠ మహాత్మనే ఆం క్రోం హ్రీం గం ఘేఘే స్వాహా" అను మూలమంత్రమును యధాశక్తిగ జపము చేసిన యెడల రాజవశ్యము, దేశ నగర పట్టణాధి వశీకరణ సామర్ధ్యము భోగభాగ్యైశ్వర్యములు అష్టైశ్వర్యప్రాప్తి, సంతోషము మున్నగునవి గలుగును. ఈ ఉచ్ఛిష్ఠ గణేశయంత్ర ప్రభావముచే యెట్టి ఘనతర కార్యమునైనను సులభముగ సాధించవచ్చును ఈ మంత్ర యంత్ర సాధనచే త్రికాల జ్ఞాన సంపన్నత్వము సులభముగ సిద్ధించును.

## శ్రీ శీతలా యంత్రము


ఈ శీతలాయంత్రము శీఘ్రసిద్ధి ప్రదమైనది "శ్లో ॥ హం శం క్షం వం విలిఖ్యం నవనవనిలయే సర్వరేఖాగ్రవర్జ్యంతన్మధ్యే సాధ్య నామబహి రసి విజయం మాతృ కావేష్టనంచ। కుడ్యేస్తంభే శిలాయాం నటనటఫలకే స్థాపితం చేష్టసిద్ధిం, మారీరాజారిచోర గ్రహ ఫణివిష హోస్ఫోటక స్తంభనం స్యాత్ ॥" అని చెప్పబడి వున్నందున ఈ శీతలా యంత్రమును రాగిరేకుపై



చక్కగా తయారు చేయించి, ప్రాణ ప్రతిష్ఠ - జీవన్యాస కళాన్యాసాదులు యధాశాస్త్రీయముగ జేసి, "అస్య శ్రీ శీతలా మంత్రస్య చైతన్య ప్రాప్తి పూర్వక బలవీర్యవివర్ధనార్థం శ్రీ శీతలాయంత్ర జపం కరిష్యే" అని సంకల్పము చేసి ఋషి ఛందోదేవతాదిన్యాస పురస్సరముగ మూల మంత్రమును జపము చేసి, ఆ జపమును యంత్రమునకు మఱ్ఱి చెక్కకు బిగించి దానిని గోడకుగాని, స్థంభమునకుగాని శిలకు గాని, ద్వారబంధము పైకమ్మికిగాని స్థాపించిన యెడల యాగృహమందుండు వారలకు సమస్త కోరికలు సిద్ధించును. మఱియు నాగృహ మందుండు వారలకు మారీభయ, రాజభయ, శతృభయ, చోరభయ, గ్రహభూత ప్రేత పిశాచాదిభయ, సర్పభయ, విషభయాదులుండవు, ఇంతియగాక స్ఫోటము మున్నగునవి గూడ రాజాలవు

మఱియు నీ శీతలాయంత్రమునకు ప్రతి నిత్యము పంచపూజలు చేయుచు, పెరుగు అన్నము నైవేద్యము పెట్టి "ఓం హ్రీం శ్రీం శీతలాయై స్వాహా" అను మూలమంత్రమును యధాశక్తిని జపించుచున్న యెడల నాగృహమున మారీభయ రాజభయ, శతృభయ, చోరభయ, గ్రహభయ, సర్పభయాదులు గలుగకుండుటయే గాక శిశువృద్ధి, స్ఫోటకము, కలరా మునుగు భయములు లేకుండుట, ఐశ్వర్యము, మనస్సంకల్ప సిద్ధి మున్నగునవి గలుగును

# శ్రీ కార్త వీర్యార్జున యంత్రము



శ్లో॥ అథేష్ట దాన్మనూన్ వక్ష్యే కార్త వీర్యస్య గోపితాన్ ।
యస్సుదర్శన చక్రస్యావతారః క్షితిమండలే ॥


అన్నట్లు కార్తవీర్యార్జున సార్వభౌముడు సుదర్శన చక్రముయొక్క అవతార విశేషము ఈ కార్యవీర్యార్జున మంత్ర యంత్రములను ఉపాసించిన యెట్టి కఠినతర కార్యమునైనను సులభముగ సాధించవచ్చును. మరియు శత్రు విజయమును ప్రసాదించుటలో నీ యంత్రము అత్యుత్తమమైనది

ఈ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ఈ యంత్రాధిష్ఠాతయై యున్న కార్తవీర్య సార్వభౌమునకు ప్రతినిత్యము ప్రాతః కాలమందు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారముగా పత్రము, పుష్పము, ఫలము, ఉదకము, అక్షతలు మున్నగువానిని యథాశక్తిగా సమర్పించి, ధ్యానము చేయుచు నమస్కరించుచున్న యెడల శత్రుస్తంభనము, శత్రు విజయము, శత్రు సమ్మోహనము, వ్యవహార విజయము మున్నగునవి గలుగును.

మరియు నీ యంత్రమునకు యధావిధిగ పంచపూజలు చేయుచు మూలమంత్రమును జపము చేయుచున్న యెడలబలవద్విరోధములు తొలగుట, ప్రబల శత్రువశ్యము, బహుక్లిష్ట తరములగు వ్యాజ్యములలో జయము, ప్రభు సమ్మోహనము మున్నగునవి గలుగును.

ఇంతియగాక నీ యంత్రమునకు యధాశాస్త్రముగా ప్రాణ ప్రతిష్ట జీవన్యాస కలా న్యాసాదులు ఆవణార్చనముజేసి "ఓం ప్రోం ప్రీం క్లీం భ్రూం ఆం హ్రీం క్రోం శ్రీం హుం ఫట్ కార్తవీర్యార్జునాయనమః" అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యను గావించి మూలమంత్రమును జపము చేసిన యెడల శత్రు పరాభవము, సర్వజన శత్రుజనవశీకరణ సామర్ధ్యము, శత్రువినాశనము, చోరనాశనము, చోరభయనివృత్తి, వ్యవహార విజయము, రాజజనవశ్యము మున్నగునవి గలుగును.

## శ్రీ హయగ్రీవ యంత్రము



ఈ యంత్రము విద్యలను ప్రసాదించుటలోను, జ్ఞానమును వృద్ధినొందించుటలోను అగ్రగణ్య మైనదన్న విషయము యెల్లరకును విదితమే ఈ యంత్రమును రాగిరేకుపై వేయించి గాని ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించి గాని యంత్రాధిష్ఠాతయై యున్న శ్రీ హయగ్రీవ విష్ణుభగవానునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారముగ పత్రము పుష్పము ఫలము, ఉదకము మున్నగువానిని యధాశక్తిగ సమర్పించి, నమస్కారము చేయుచు ధ్యానము చేసిన యెడల మేధాశక్తి, బుద్ధిశీలత, విద్యాభివృద్ధి, సూక్ష్మ గ్రాహత్వము, విద్యావిషయక పరీక్షల యందు విజయము మున్నగునవి గలుగును.

ఇంతియగాక ప్రతినిత్యము త్రికాలములయందు పంచ పూజలను చేయుచు మూలమంత్రమును యధాశక్తిగా జపము చేయుచున్న యెడల ఇంద్రియపటుత్వము, మేధాశక్తి వృద్ధినొందుట, జ్ఞానవృద్ధి, జ్ఞాపకశక్తి వృద్ధియగుట విద్యాప్రాప్తి, ఆరోగ్యము మున్నగునవి గలుగును.


మరియు యధాశాస్త్రీయముగ ఈ యంత్రమునకు ప్రాణప్రతిష్ఠ జీవన్యాస, కలా న్యాసాదులు ఆవరణార్చనము మున్నగువానిని చేసి "హంసస్సో ఒ హం విశ్వావతీర్ణ రూపాయ చిన్మయానందరూపిణే, తుభ్యం నమోహయగ్రీవ విద్యారాజాయ విష్ణవేస్వాహా హంసస్సోహం" అను మూలమంత్రముతో షోడశోపచార సపర్యను చేసి, మూలమంత్రమును యధాశక్తిగ జపము జేయువారు విద్యావంతులు, జ్ఞానవంతులు, పండితులు, పరిశోధకులు, ధర్మ ప్రవక్తలు నగుటయే గాక బ్రహ్మవర్చస్కులు, ఓజోవంతులు, తేజోవంతులునై ప్రకాశించు చుందురు. ఈ యంత్ర ప్రభావముచే విద్యాప్రాప్తి మేధోవృద్ధి, గద్య పద్య రచనాచాతుర్యము, సమయస్ఫూర్తి, ధారణాశక్తి, వాక్శుద్ధి, వక్తృత్వము మున్నగునవి సులభముగ సంప్రాప్తించును.

## శ్రీ భేతాళ యంత్రము

ఈ భేతాళ యంత్రము శీఘ్రసిద్ధి ప్రదమైనది. దీనిని పెక్కెంద్రు పూజించి అనేక కష్టనష్టముల నుండి విముక్తులైరి మరియు ఈ యంత్రము గ్రహబాధలను తొలగించుటలోను అభిచార దోషమును నివృత్తము చేయుటలోను అమోఘమైనది.

ఈ భేతాళ యంత్రమును రాగిరేకుపై వేయించిగాని, ఈయంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని ప్రతి నిత్యము ఉదయాస్తమయములను సాంబ్రాణి పొగవేసి పత్రం పుష్పం ఫలం తోయం" అన్నట్లు యధాశక్తిగ పత్రం, పుష్పం, ఫలం, ఉదకం, అక్షతలు మున్నగువానిని సమర్పించి నమస్కారము చేసి ప్రార్థించుచున్న యెడల గ్రహభూతపిశాచాది బాధలు తొలగును. మరియు శతృ విజయము మనశ్శాంతి గలుగును

మరియు నీయంత్రమునకు యధావిధిగ పంచపూజలను చేయుచు ప్రతినిత్యము మూలమంత్రమును యధాశక్తిగ జపము చేయుచున్న యెడల శతృవిజయము, కార్యసిద్ధి, వాంఛాసిద్ధి, జ్వరాదిబాధలు తొలగుట దుష్టగ్రహపీడా పరిహారము గలుగును



ఇంతియగాక ఈ యంత్రమునకు యధాశాస్త్రీయముగ ప్రాణప్రతిష్ఠ జీవన్యాస కలాన్యాస అవరణార్చ నాదికములు చేసి, ఓం అం హ్రాం హ్రీం హ్రూం వషట్ ఘోరాయ ఘోరతరాయ భేతాళాయ సర్వదుష్టాన్నాశయ నాశయ పాతయ పాతయ ఘాతయ ఘాతయ శత్రూన్ జహి జహి హ్రీం ఓం స్వాహా" అను మూలమంత్రముతో షోడశోపచార పూజనుచేసి మూల మంత్రమును యధాశక్తిగ భక్తిశ్రద్ధలతో జపము చేసిన యెడల మనోవాంఛాసిద్ధి, శత్రునాశనము, శత్రువిజయము, భూత ప్రేత పిశాచాది గ్రహబాధానివృత్తి, అభిచార జ్వరాద్యుపద్రవ నివృత్తి మనశ్శాంతి మున్నగునవి గలుగును.

## శ్రీ చక్ర మహా యంత్రమహిమ

ఈ శ్రీ చక్రమహాయంత్ర మహామంత్రో పాసనవలననే బ్రహ్మ, విష్ణువు, సూర్యచంద్రులు, ఇంద్రుడు, నంది, కుమారస్వామి మొదలగు దేవతలు అగస్త్యుడు, లోపాముద్ర, దూర్వాసుడు, మనువు మొదలగు మహర్షులు తపోమహిమాన్వితులై

అత్యున్నతస్థానముల నందగలిగిరి.

ఈ శ్రీ విద్య మంత్రనాయికయనియూ, విద్యా రాజ్ఞియనియు చెప్పబడినది. న్యాససహితమగు శ్రీ మహాత్రిపుర సుందరీ మంత్రమును, ఒక్కసారి యుచ్చరించి నంత మాత్రముననే, అనేక జన్మార్జిత పాపసంగ్రహములు భస్మీ భూతంబగుచున్నవి ఈ త్రిపురసుందరీ మహావిద్య దేవతలకు కూడా దుర్లభం బైనట్టిది. మిగుల రహస్యాతి రహస్యంబెనట్టిది ; అందువలననే శ్లో॥ ఆత్మాదేయశ్శిరోదేయః నదేయా షోడశాక్షరీ, అపరీక్షిత శిష్యాయ తాం నదద్యాత్కదాచన ॥ అనగా "ఆత్మనైనా యివ్వవచ్చును శిరస్సునైనా యివ్వవచ్చును. కాని అపరీక్షిత శిష్యునకు, షోడశాక్షరీ మంత్రము యివ్వదగినది కాదు." అని మహర్షులు శాసించి యున్నారు.

కలియుగములో సాధకులకు శీఘ్రసిద్ధిని ప్రసాదించు మహామంత్రయంత్రములలో శ్రీ మహాత్రిపురసుందరీ షోడశాక్షరీ మహామంత్రము అత్యుత్తమమైనది భక్తి విశ్వాసములతో తంత్రోక్తాను సారముగ ఈ మహాత్రిపురసుందరీ షోడశాక్షరీ మంత్ర యంత్రములు నుపాసించిన యెడల మంత్రసిద్ధి కలుగునని గట్టిగా జెప్పవచ్చును.

ఈ శ్రీ చక్రమహాయంత్రమును చక్కగా ఒక బంగారు రేకుపైగాని, వెండి రేకుపైగాని, రాగి రేకుపైగాని చెక్కించి, లేదా ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, త్రిసంధ్యల యుందున్నూ శ్లో ॥ బాలార్కాయుత తేజసం త్రినయనాం రక్తాంబరోల్లాసినీం । నానాలంకృతి రాజమానవపుషం బాలోడూరట్ శేఖరాం । హస్తైరిక్షుధనుః సృణిం సుమశరం పాశం ముదా బిభ్రతీం । శ్రీ చక్రస్థిత సుందరీం త్రిజగతా మాధారభూతాంస్మరేత్ ॥ అని శ్రీ చక్ర యంత్రాధిష్ఠాత్రియైన శ్రీ మహాత్రిపురసుందరీ దేవిని ధ్యానించుచూ యథాశక్తి నైవేద్యాదుల సమర్పించుచున్న యెడల సాధకులకు ఆత్మరక్షణము, సర్వవైరినాశనము, భూత, భేతాళ, ప్రేత పిశాచ, రాక్షస, బ్రహ్మరాక్షసాది గ్రహబాధానివారణము, సంపూర్ణారోగ్య లాభము. ఐశ్వర్యాభివృద్ధి, యేపనిచేయుటకు మొదలుపెట్టినను శుభముగా జరుగుచుండును

ఈ శ్రీ చక్రమహాయంత్రమునకు ప్రతి నిత్యమూ పంచపూజలు గావించుచూ భక్తితో నమస్కరించి, కుంకుమాక్షతలచే పూజించుచున్న యెడల పోయిన ఉద్యోగములు తిరిగి లభించుట, ఉన్నతాధికారపదవులు ప్రాప్తించుట, కుటుంబ సౌఖ్యము, పుత్ర మిత్ర బంధు వర్గాదులచే గౌరవింపబడుట, మనశ్శాంతి లభించును.

ఈ మహా త్రిపురసుందరీ షోడశీపూజను శ్రీ చక్ర మహాయంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ జీవన్యాస కళాన్యాసాదులొనర్చి "ఓం శ్రీం హ్రీం క్లీం ఐం సౌం ఓం హ్రీం శ్రీం క ఏల ఏ హ్రీం హసక హల హ్రీం సకల హ్రీం సౌః ఐం క్లీం హ్రీం శ్రీం ఓం నమః ॥" అను శ్రీ మహాత్రిపురసుందరీ మూలమంత్రమును యధావిధిగా జపించుచున్న యెడల అపరిమిత వశ్యాకర్షణశక్తి, ఉపన్యాస నాటక ప్రదర్శనాదులు చూచుటకు సమీకరించి యుండు ప్రజాసమూహములను

మోహింపజేయు శక్తి, మంత్రుల రాజకీయోద్యోగుల, నానాధికారుల వశ్యాకర్షణము, తద్వారా సివిల్, క్రిమినల్ మున్నగు కోర్టు వ్యవహారములలో విజయము, సర్వాపమృత్యువులు తొలగిపోవుట, శత్రుకృతమారణోచ్చాటనా ద్యాభిచారిక మంత్రప్రయోగములు నిర్వీర్యములగుట, ఎట్టి ఘోర ప్రమాదములు వల్లనైననూ హానికలుగకుండా తప్పించుకొనగల్గు శక్తి, అటంబాంబు హైడ్రోజన్ బాంబు మొదలయిన ఆధునిక మారణాస్త్రములు నుండి ఉద్భవించు అణుశక్తిని నిర్వీర్యమొనరించుటయే గాక మరియూ నేటి విజ్ఞాన శాస్త్రవేత్తలచే కనిపెట్టబడబోవు యెట్టి మారణా యుధము వలనగాని హాని జెందకుండా ఆకల్పాంతము చిరంజీవియై వర్ధిల్లుచుండగల మహాజీవనశక్తి శ్రీ మహాత్రిపురసుందరీదేవి ప్రసాదమువలన ఈ శ్రీ చక్రమహాయంత్ర పూజకునకు లభించును.

ఈ శ్రీ చక్ర మహాయంత్రమునకు ప్రతినిత్యమూ షోడశోపచార పూజగావించుచూ మూలమంత్ర జపకవచ పారాయణాదులతో సమగ్రముగా శ్రీ చక్ర మహాయంత్రము నర్చించుచున్న యెడల అణిమాద్యష్టసిద్ధులు సమస్త కోరికలు సిద్ధించును.

## శ్రీ స్వర్ణాకర్షణ భైరవమహా యంత్ర మహిమ

### మూలమంత్రము

“ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణార్షణ భైరవాయ మమ దారి ద్ర్యవిద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం ॥”

### ధ్యానము

శ్లో॥ పీతవర్ణం చతుర్బాహుం త్రినేత్రం పీతవాసనమ్ ।
అక్షయస్వర్ణ మాణిక్యం తటిత్పూరితపాత్రకమ్ ॥
అభీప్సితం మహాశూలం తోమరం చామరద్వయమ్ ।
సర్వాభరణ సంపన్నం ముక్తాహారోపశోభితం ॥
మదోన్మత్తం సుఖాసీనం భక్తానాంచ వరప్రదమ్ ।
సంతతం చింతయేద్వశ్యం భైరవం సర్వసిద్ధిదం ॥
పారిజాతద్రుమ కాంతారస్థితే మణిమండపే ।
సింహాసనగతం ధ్యాయేత్ భైరవం స్వర్ణదాయకం ॥
గాంగేయపాత్రం డమరుం త్రిశూలం వరంకైః సందధతం త్రినేత్రం ।
దేవ్యాయుతం తప్తసువర్ణ వర్ణం స్వర్ణాకృతిం భైరవ మాశ్రయామి ॥

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమును ఒక బంగారు రేకుపైనగాని, ఒక వెండి రేకుపైనగాని, ఒక రాగిరేకుపైన గాని చక్కగా చెక్కించి, లేదా ఈ యంత్ర కాగితమునే చక్కగా పటము కట్టించిగాని పూజా స్థానమునందు పీఠముపై నలంకరింపజేసి, పత్రం,

పుష్పం, ఫలం తోయం అను న్యాయానుసారము యథాశక్తిగా నైవేద్యము సమర్పించి, భక్తి శ్రద్ధలతో ప్రతినిత్యము నమస్కరించుచున్న యెడల వృత్తి వ్యాపారముల యందు అభివృద్ధి ప్రజాకర్షణ తద్వారా ధనలాభము కలుగచుండును

శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు ఉదయం సాయంకాలముల యందు పంచపూజలు గావించుచూ 'శ్లో ॥ మన్దారద్రుమ మూలభాజిసుమహామాణిక్య సింహాసనే సంవిష్టో దరభిన్న పంకజరుచా దేవ్యాకృతాలింగనః । భక్తేభ్య ః కరరత్న పాత్ర భరితం స్వర్ణం దదానో ఽ నిశం, స్వర్ణాకర్షణ భైరవో విజయతే స్వర్గాప వర్గైకభూః" అని భక్తితో ధ్యానించుచున్న యెడల శ్రీ స్వర్ణాకర్షణ భైరవ మహాదేవుడు స్వప్నమునందు సాక్షాత్కరించి సాధకునకు రసవాద రహస్యములు నుపదేశించును. మరియూ సాధకుని గృహమునందు స్వర్ణరాశులు దినదినమూ అభివృద్ధి జెందుచుండును.

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు జీవన్యాన ప్రాణన్యాన కలాన్యాసాదులొనర్చి "ఐం హ్రీం శ్రీం ఐం శ్రీం ఆపదుద్ధారణాయ హ్రాం హ్రీం హ్రూం అజామలబద్ధాయ లోకేశ్వరాయ స్వర్ణాకర్షణ భైరవాయ మమ దారిద్ర్య విద్వేషణాయ మహాభైరవాయ నమః శ్రీం హ్రీం ఐం" అను మూలమంత్రమును తంత్రోక్తానుసారము నిర్ణీత సంఖ్యచొప్పున అను దినమూ జపము గావించుచున్న యెడల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి పుత్ర పౌత్రాద్యభి వృద్ధాది సంసార సౌఖ్యములు రాజపురుషుల, మంత్రిపుంగవుల, ప్రభుత్వోద్యోగుల, న్యాయమూర్తుల వశ్యాకర్షణము, తద్వారా సివిల్, క్రిమినల్ మున్నగు కోర్టులలో వ్యవహార విజయము శత్రువులందరూ తమకు తామై లొంగిపోవుట, భూత, భేతాళ, రాక్షస, బ్రహ్మరాక్షసాది గ్రహగ్రస్త పీడిత ప్రజలను బాగు చేయగల శక్తి సర్వదేశ దిగంతరాళముల యందు వ్యాపించు కీర్తి ప్రతిష్ఠలు, సమస్తభోగభాగ్యములు లభించి సుఖించుట మొదలయిన మహా సౌఖ్యములు అతిశీఘ్రముగా లభించును. ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్ర పూజవలన యెట్టి అసాధ్య కార్యములయినను ఒక క్షణకాలములోనే సఫలములగును. ఈ స్వర్ణాకర్షణ భైరవ మహామంత్ర మహిమ వర్ణనా తీతము, ఈ స్వర్ణాకర్షణ భైరవ యంత్ర శక్తి నిరుపమానము ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రపూజా విధానము రహస్యాతి రహస్యంబైనది.

ఈ స్వర్ణాకర్షణ భైరవ మహాయంత్రమునకు ప్రతి నిత్యమూ షోడశోపచార పూజలు గావించుచూ, మూలమంత్ర జపానంతరము, శ్రీ స్వర్ణాకర్షణ భైరవ అష్టోత్తర శతనామ స్తోత్రము పారాయణము జేయువారికి, సర్వరోగములు హరించి, అపమృత్యువులు తొలగిపోవును. దారిద్ర్యము పరిహరింపబడును. బంగారు నాణెములతో నిండిన నిధులు భూమియందు కనబడును. ధాతువాద సిద్ధి, రసాయనసిద్ధి, పాదుకాసిద్ధులు కలుగును. భేతాళుడు వాహనమై కోరిన ప్రదేశములకు క్షణకాలముల తీసుకువెళ్ళి దించును భూమ్యా కాశములయందు నిగూఢముగా నున్న సర్వ వస్తువులను కంటికి కనబడునట్లు జేయు సిద్ధాంజనము లభించును. సర్వపాపములు నశించి ధర్మార్థకామ మోక్షాది మహాభాగ్యములు కలుగును.

శుభం ॥ సర్వేజనాస్సుఖినోభవన్తు ॥

# శ్రీ యంత్రము

ఈ యంత్రమునకు శ్రీనగరమనియు, శ్రీచక్రమనియు, శ్రీ మహాత్రిపుర సుందరీ యంత్రమనియు వ్యవహారము కలదు

శ్లో॥ చత్వారి శివ చక్రాణి శక్తి చక్రాణి పంచచ ।
సామరస్యా ద్భవేచ్చక్రం శ్రీ చక్రం సర్వరూపకం ॥

అని శక్తి సంగమ తంత్రములో చెప్పబడిన ప్రకారము నాలుగు శివచక్రముల యొక్కయు, ఐదు శక్తి చక్రముల యొక్కయు, సామరస్యము వలన యేర్పడినది గనుక శ్రీ చక్రము సర్వరూపమును బొందిన దగుచున్నది

శ్లో॥ శుద్ధచక్ర మిదం ప్రోక్త మిద మేవ త్రిధాభవేత్ ।
భూః కైలాస స్తథా మేరుః ప్రస్తారత్వేన పార్వతి ॥
భూప్రస్తారోద్విధాదేవి పాతాళోర్ధ్వక్రమేణతు ॥
కైలాసాఖ్యస్తు ప్రస్తారో ద్వివిధః పరికీర్తితః ॥
అర్ధకైలాస సంజ్ఞస్తు పూర్ణకైలాసకస్తథా
తద్దైవ మేరు ప్రస్తారః కీర్తితస్తు మయాతవ ॥

(శక్తి సంగమతంత్రం)

శివశక్త్యాత్మకమగు శ్రీ చక్రమునకు శుద్ధ చక్రమనిగూడ నామాంతరము కలదు. ఇది మూడు విధములుగా నుండును.

1. భూప్రస్తారము 2. కైలాస ప్రస్తారము 3. మేరు ప్రస్తారము, ఇందు భూప్రస్తారము పాతాళ భూప్రస్తార మనియు, ఊర్ధ్వ భూప్రస్తారమనియు రెండు విధములు, కైలాస ప్రస్తారము అర్ధకైలాస ప్రస్తారమనియు, పూర్ణకైలాస ప్రస్తారమనియు రెండు విధములు, మేరు ప్రస్తారము అర్ధమేరు ప్రస్తారమనియు, పూర్ణమేరు ప్రస్తారమనియు రెండు విధములు గలదగుచున్నది. ఇట్టి శ్రీ యంత్రమ ప్రకృతి పురుషాత్మకమైన దగుటవలన సమస్త యంత్రములలో నగ్రగణ్యమైనదగుచు మిక్కిలి ప్రాముఖ్యతను బొందియున్నదనుట నిర్వివాదాంశము

శ్లో॥ చతుష్టష్టియుతాః కోట్యోయోగినీనాం మహాప్రియే ।
చక్రేఽస్మిన్ సన్నివిష్టాస్తా స్సాధకం మానయంతిహి ॥

(జ్ఞానార్ణవతంత్రం)

ఈ చక్రమునందు అరువదినాల్గు కోట్లయోగినీ దేవతలచే సేవింపబడుచు శ్రీ మహాత్రిపుర సుందరీదేవి నివసించియున్నది గనుక శ్రీ చక్రమును పూజించుచు శ్రీ మహాత్రిపురసుందరీ మహామంత్రమును జపము చేయువారలకు శ్రీ మహాత్రిపుర సుందరీదేవికి పరివారముగనున్న అరువదినాల్గుకోట్ల యోగినీ దేవతలు గూడ సమస్త కోరికలను, సర్వసిద్ధులను గలుగజేయుదురు. ఈ శ్రీచక్రమును సందర్శించినమాత్రముననే సమస్త కోరికలు సిద్ధించునని కూడ జ్ఞానార్ణవమందు చెప్పబడియున్నది.

ఈ మహోత్కృష్టమైన శ్రీ చక్రమును బీజములు లేకుండగ భూప్రస్తారముగ కొందఱును, మేరుప్రస్తారముగ మఱికొందఱును పూజించు నాచారముగలదు గాని ఆ శ్రీ చక్రములందు బీజములు లేకపోవుటవలన జీవ (ప్రాణ) ములేక పోవుటచే నిర్జీవత్వమును బొందిదవగుచు శవముతో సమానమగుచున్నవి

శ్లో॥ బీజం వినాతు నిర్జీవం శవవత్పరికీర్తితం,
బీజయుక్తంభవేద్యంత్రం నిశ్శప్తరసిద్ధిదాయకం

(శక్తిసంగమతంత్రం)

తా బీజములేని శ్రీ చక్రము జీవ (ప్రాణము) లేనిదై శవముతో సమానమైనదగుచున్నది బీజయుక్తమైన శ్రీ చక్రము సజీవమైనదియు, నిశ్శప్తమైనదియు, సిద్ధి ప్రదమైనదియునగు చున్నదని శక్తి సంగమతంత్రమందు చెప్పబడిన ప్రకారము బీజరహితమైన శ్రీ చక్రము నర్చించువారు శ్రీ మహాత్రిపుర సుందరి యొక్క అనుగ్రహమును బడయు లేక పోవుటయే గాక శాపగ్రస్తులు గూడ నగుచున్నారు బీజములులేని శ్రీ చక్రము శవముతో సమానము గనుక బీజరహితమైన శ్రీ చక్రమును పూజించుట శవమును పూజించినట్లగును గనుక బీజసహితమైన శ్రీ చక్రము నిశ్శప్తమైనదియు, సర్వసిద్ధులను గలుగజేయునది యునగును కనుకనే

శ్లో॥ శ్రీ చక్రం బీజసంయుక్తం నిశ్శప్తంపరమేశ్వరి
బీజహీనం తుయచ్చంక్రం తచ్చక్రం నచ సిద్ధిదం ॥
అని శక్తి సంగమతంత్రమందు చెప్పబడియున్నది.

ఈ శ్రీ యంత్రమును చక్కగా రాగిరేకుపై వేయించిగాని, మేరుప్రస్తారాది రూపములతో యధావిధిగ చేయించిగాని ఈ యంత్రకాగితము పటముగా కట్టించి గాని ప్రతినిత్యము ఉదయాస్తమయములయందు సందర్శించు చుండిన శ్రీ మహా త్రిపురసుందరీదేవి యొక్క అనుగ్రహముచే సౌఖ్యము ఆరోగ్యము ఐశ్వర్యము పూర్వజన్మ మందలి పాతకోపపాతకాదులచే సంప్రాప్తమైన దీర్ఘవ్యాధులు నశించుట గ్రహదోష నివారణము మున్నగునవి గలుగుచుండుటయే గాక సమస్త కోరికలు నెరవేరుచుండును

ఇంతియగాక ఈ శ్రీ చక్రమునకు "పత్రం పుష్పం ఫలం తోయం" అను రీతిని పత్రము, పుష్పము, ఫలము, ఉదకము కుంకుమ, ధూపము మున్నగు వానిని యధాశక్తిని సమర్పించి ధ్యానము చేయుచున్న యెడల సమస్త వృద్ధికోరికలు సిద్ధించును, భోగారోగ్యైశ్వర్య విజయో త్సాహములు గలుగుచుండును

ఈ శ్రీ చక్రమునకు ప్రతి నిత్యము ఉదయాస్తమయముల యందు షోడశోపచార పూజలు చేయుచు ప్రతి శుక్రవారముననను లలిత సహస్రనామములతో పూజ చేయుచున్న యెడల సమస్త దుష్టత్వములు, కష్టనష్ట దుఃఖబాధలు నశించి, సర్వసిద్ధులు సామ్రాజ్యప్రాప్తి గలుగును.

ఈ శ్రీ చక్రమును యథావిధిగా అమ్నాయార్చన, సమయదేవతాది పూజనము ఆవరణార్చన మున్నగు వానిని జేయుచు మూలవిద్యతో ఉపచార పూజాదులు జేసి, మంత్రము నుపాసించువారికి అణిమాద్యష్టసిద్ధులు సులభముగా సంప్రాప్తించుననుట నిస్సంశయము.

## శ్రీ గాయత్రీ మహాయంత్రము

శ్లో॥ వేదమాతాచ గాయత్రీ మంత్రమాతాతుత్ర్యక్షరీ ॥

అను న్యాయానుసారముగను

శ్లో॥ తద్జ్ఞానార్థ ముపాయాతా విద్యాలోకే చతుర్దశప్రోక్తాః !

తా స్వపిచ సారభూతః వేదస్తత్రాపిగాయత్రీ ॥

అని భాసురానందనాధులు చెప్పినట్లుగ చతుర్దశ విద్యలకును, వేదములకును సారభూతమైన గాయత్రీ మహాదేవి "వేదమాత" యను విషయము సర్వజన విదితము మఱియు "నగాయత్ర్యాః పరం మంత్రం"

ఇత్యాది వచన ప్రమాణములచే గాయత్రీ మంత్రముకంటే శ్రేష్ఠమైన మంత్రము ముల్లోకములందునులేదు. ఈ గాయత్రీదేవి బ్రాహ్మ్యము నిచ్చునదియును, ఇహపర సాధకంబును, సర్వశ్రేయో నిదానంబును యగును. ఈ గాయత్రీ మంత్రో పాస్తిని ఉపనయనము మొదలు యావజ్జీవము అవశ్యకర్తవ్యమను విషయము గూడ సకలజన విదితమే గనుక, ఈ గాయత్రీదేవిని గుఱించి విశేషముగా వ్రాయుటయనవసరము.


ఈ గాయత్రీదేవి యొక్క మహామంత్రము పెక్కు పాఠభేదములను బొందియున్నది. అందు ముఖ్యముగా నేటి కాలములో (1) త్రిపదాగాయత్రీ (2) చతుష్పాద గాయత్రీ (3) శతాక్షరి గాయత్రీ మంత్రములు మిక్కిలి ప్రచారములోనున్నవి. ఈ గాయత్రీదేవి యంత్రముగూడ తంత్రశాస్త్ర గ్రంథములందు పెక్కు తెఱంగుల చెప్పబడియున్నది.

ఈ గాయత్రీ మహామంత్రమును విశ్వామిత్రుడు, వశిష్టుడు మున్నగు మన మహర్షులు పాసించి బ్రహ్మజ్ఞాన సంపన్నులైయున్న విషయము ఎల్లరు నెఱింగిన విషయమే. ఈ గాయత్రీ మంత్రమును సిద్ధిజేసికొని, గాయత్రీదేవియొక్క ప్రభావముచే విశ్వామిత్రుడు సృష్టికి ప్రతిసృష్టిని జేసెనను విషయమును, ఇతర మహర్షులు గాయత్రీ మంత్రమునుపాసించి, తచ్ఛక్తి సామర్థ్య ప్రభావములచే నిగ్రహాను గ్రహసమర్థులును, శాపాను, గ్రహములనిచ్చు సామర్థ్యము గలవారైరను నది ఎల్లరు నెఱింగిన విషయమే గనుక గాయత్రీ మంత్రయంత్రములతో సమానమైన మంత్రయంత్రములు ముల్లోకములందేగాక చతుర్దశ భువనముల యందును లేవను విషయము నిస్సంశయము.

ఈ గాయత్రీ యంత్రమును చక్కగా రాగి రేకుపై వేయించి, గాని, ఈ యంత్ర కాగితమునే పటముగా కట్టించిగాని, ప్రతినిత్యము ఉదయాస్త సమయములందు సందర్శించుచు భక్తి శ్రద్ధలతో నమస్కరించుచున్న యెడల శ్రీ గాయత్రీదేవి యొక్క అనుగ్రహముచే సౌఖ్యము, ఆరోగ్యము, దారిద్ర్య నిర్మూలనము, ఐశ్వర్య ప్రాప్తి, పూర్వజన్మ యందలి పాతకోపపాతకాదులచే జన్యమైన దీర్ఘవ్యాధులు నశించుట, భూత ప్రేత పిశాచాది గ్రహభయ నివారణము మున్నగునవి గలుగుచుండుటయే గాక సమస్త కోరికలు నెరవేరుచుండును.

ఇంతియగాక ఈ యంత్రమునకు ప్రతినిత్యము త్రికాలములయందును భక్తి శ్రద్ధలతో "పత్రం పుష్పం ఫలం తోయం" అను న్యాయానుసారము పత్రము పుష్పము, ఫలము, ఉదకము, కుంకుమ, అక్షతలు, ధూప దీపాదులు మున్నగు వానిని సమర్పించి, శ్రీ గాయత్రీదేవిని ధ్యానించి నమస్కారము చేయుచున్న యెడల వివిధ వృద్ధికోరికలు నెఱవేరుచు, పూర్వ జన్మమందలి మహాపాత కోపపాతకాదులచే జనించిన సమస్త వ్యాధులు దీర్ఘవ్యాధులు తొలగుట, గ్రహదోష నివారణము, దారిద్ర్య విచ్ఛిత్తి ఐశ్వర్య ప్రాప్తి సర్వత్ర విజయోత్సాహములు గలుగును మఱియు ఋణరోగ కలహశత్రుత్వమనో వికలత్వములు తొలగిపోవును. మఱియు ఈ గాయత్రీ మహాయంత్రమునకు ప్రతినిత్యము త్రికాలముల యందును యధావిధిగా లమిత్యాది పంచపూజలను చేసి మూలమంత్రమును జపము చేసిన యెడల ఈ జన్మమందు సమస్తములగు వృద్ధికోరికలు నెరవేఱుచుండుటయేగాక, అణిమాద్యష్ట సిద్ధులు, బ్రహ్మత్వసిద్ధి మున్నగునవి గలుగును, మరియు ఈ జన్మమందు సమస్త కోరికలు నెరవేరుచు, తుదకు సామ్రాజ్య ప్రాప్తి, కలుగుటయేగాక పరమపదము నధిష్ఠించు వారుగూడాన గుదురు.





శ్రీ చక్రము

ఉద్ధారము

బిన్దు త్రికోణవసుకోణదశారయుగ్మ
మున్వస్రనాగదళషోడశ పత్రయుక్తమ్
వృత్తత్రయం చ ధరణీసదనత్రయం
శ్రీ చక్రరాజ ఉదితః పరదేవతాయాః